18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

మంగళవారం | 25 ఫిబ్రవరి 2025 | పేజీలు 13


## శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానంలో
# శివరాత్రి వేడుకలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో వెలసిన శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం, మాఘమాసం, బహుళపక్షం, త్రయోదశి బుధవారం శ్రీ రామేశ్వర స్వామి వారికి శాస్త్రృత్తంగా రుద్రాభిషేకము లు మరియు కల్యాణోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించబడునని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని శివని కృపకు పాత్ర కాగలరు అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మరకత లింగ దర్శనం పుణ్యప్రదం సర్వపాప హరణం.



**ఆలయ విశిష్టత :** బెలుగుప్పలోని శ్రీ రామలింగేశ్వర లింగం నవరత్నములలో ఒకటైన మరకతమతో నిర్మించబడినది. ఇంత పెద్ద పరిమాణంలో ప్రతిష్టింపబడిన మహిమాన్విత మరకత లింగం దక్షిణ భారతదేశం లోనే అపురూపం. ఈ రామేశ్వర లింగం 11వ శతాబ్దంలో (దాదాపు 1000 సంవత్సరాలు క్రితం)

మిగతా 3లో



# సబ్ రిజిస్ట్రార్ అవినీతిపై కూటమి సీరియస్

## ఆ కార్యాలయం వైపు వెళ్లకపోయినా అవినీతి మరకలంటించారు

**ఇక ఉపేక్షించడం సరికాదు**

**మంత్రి దృష్టికి తీసుకెళ్లిన బిజెపి నేతలు**

**అసెంబ్లీసమావేశాల తర్వాత బదిలీకి రంగం సిద్ధం?**

**అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ధర్మవరం సబ్ రిజిస్టర్ పై చర్యలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ప్రత్యేక నోట్బుక్ పెట్టి సాయంత్రం కాగానే ఎన్ని రిజిస్ట్రేషన్లు అయ్యాయి అవినీతి సొమ్ము ఎంత వచ్చింది అందులో మా వాటా ఎంత అని లెక్క కట్టి వసూలు చేసిన వారు లేకపోలేదు.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అటువంటి అవినీతి అక్రమాలకు దూరంగా ఉంటూ రిజిస్ట్రేషన్ కార్యాలయం వైపు కన్నెత్తి చూడలేదు..**

**ధర్మవరం మేజర్ న్యూస్:** కూటమిలోని టిడిపి బిజెపి జనసేన పార్టీలు నిజాయితీగా ఉన్నా.. వాటిని అలుసుగా తీసుకొని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని అధికారి సిబ్బంది మరోవైపు రైటర్లు కుమ్మక్కై అవినీతి బురదలో కూరికి పోవడమే కాకుండా ఎన్ డి ఏ కూటమి కూడా అవినీతి బురద అంటించడం మమ్మెలను ఆగ్రహాన్ని గురిచేస్తోంది.. కాసుల కోసం ఎంతటికైనా బరి తెగించే పరిస్థితికి వచ్చారంటే వారి అవినీతి ఏ స్థాయిలో ఉందో చెప్పగానే తెలుస్తోంది. వైసిపి అవతార్మెత్తిన ఓ రైటర్ అధికారిని బుట్టలో వేసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు మా విచారణలో తేలింది. అటువంటివారిని ఇక ఉపేక్షిస్తే కూటమి ప్రభుత్వాన్ని తాకట్టు పెట్టేందుకు కూడా వెనుకాడను పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉంది. ఈ అవినీతికి పాల్పడే వారిపై చర్యలు తీసుకుని వారికి చెక్కు పెట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

**అధికారి అవినీతి ఆరోపణలపై మంత్రి దృష్టికి..**

ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రైటర్లతో కలిసి అధికారులు చేస్తున్న అవినీతి అక్రమాల గుట్టు విచారణలో తేలడంతో సాక్షాలతో సహా మంత్రి సతీష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయ తీరుపై మంత్రి తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది విచ్చలవిడిగా అక్రమార్చనకు పాల్పడుతూ ఎన్డీఏ కూటమికి

మిగతా 3లో

## 11స్థానాలు వచ్చినా జగన్ తీరులో
# మార్పు రాలేదు

## అనర్హత నుంచి తప్పించుకునేందుకు జగన్ అసెంబ్లీకి వచ్చారు

**అసెంబ్లీలో వైసిపి ఎమ్మెల్యేల తీరుపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం**

**ప్రతిపక్ష హెూదా ఒకరిస్తే రాదు..అది గుర్తుంచుకోండి**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అధికారంలో ఉన్నప్పు డు అంహాకారంతోనూ, స్వార్ధ పూరిత పాలన సాగించిన జగన్ రెడ్డిని 11 స్థానాలకే పరిమితం చేశారని.. అయినా ఆయన తీరుపై మార్పు రాలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీని బాయ్ కాట్ చేసిన అంశంపై ఆయన తీవ్రంగా స్పందించారు. జగన్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. మంచి చేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వంపై నిత్యం విమర్శలు చేస్తూ, ఏదో ఒక అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

మిగతా 3లో

## మా రైతుల బాధలు, అభ్యంతరాలు
# పరిగణలోకి తీసుకోండి

## జలవనురుల శాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

## హంద్రీ-నీవా పరిధిలో భూగర్భ జలాలు అడుగంటకుండా, చెరువులకు నీరు అందించాలి

**జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం ఇవ్వాలన్న సునీత**

**సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు**

**అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్నాకే ముందుకెళ్తామని హామీ**

**రామగిరి మేజర్ న్యూస్:** హంద్రీనీవా కాలువ 2వదశ కాల్వ లైనింగ్ పనులకు సంబంధించి మా రైతుల అభ్యంతరాలు, ఇబ్బందులను పరిశీలించాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఆమె మంత్రి క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ నియోజకవర్గంలో రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాస్తవంగా శనివారం రోజు రాప్తాడు నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువ పరివాహక ప్రాంత రైతులతో ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్ సమావేశమయ్యారు. హంద్రీనీవా అధికారులు కూడా



ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ ప్రాంతానికి ఎదురయ్యే కష్టాల గురించి వివరించారు. లైనింగ్ పనులు చేస్తే తమ ప్రాంతంలో ఉన్న చెరువులకు నీరందే అవకాశం లేదని, భూగర్భజలాలు తగ్గే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో రైతులకు ఇబ్బంది లేకుండా చేసేందుకు కొన్ని ప్రతిపాదనలు కూడా చేశారు. కాలువ వెంబడి గల వివిధ చెరువులు, కుంటలను హంద్రీనీవా నీరు అందేలా.. తూములను ఏర్పాటు చేయటం, కాలువ సమీపంలో వంకలపై గల చెక్ డ్యామ్ లకు నీరు అందించే విధంగా తూములు ఉండాలని, కాలువ ఉన్న ప్రాంతంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు కాలువను దాటే విధంగా వంతెనలు నిర్మించాలని తమ అభిప్రాయాలను రైతులు చెప్పారు. రైతులు చెప్పిన అంశాలను

మిగతా 2లో



# పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ జేసి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పట్టణంలోని కృష్ణాపురం 3వ రోడ్లో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. అనంతరం కలశ గోపురం ప్రతిష్ట లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయచంద్ర రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,మరియు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

**క్యాప్సర్ స్టూడియో ను ప్రారంభించిన జేసీ**

పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ సర్కిల్ లో కొత్త కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న జే.సి.ఎన్.ఆర్.ఎం కాంప్లెక్స్ లో జెసి అభిమాని హుస్సేన్ వలి క్యాప్సర్ స్టూడియోను మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు,జేసీ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకాదశి పూజలు



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రంగసుభే ఫిర్కా భగవాన్ దాస్ విరోబస్వామి దేవాలయంలో ఏకాదశి పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వేకువజామున అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రుక్మిణి సమేతంగా విఠోబస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. భావసార క్షత్రియ భజన మండలి వారు దిండి భజనలు చేపట్టారు. రుక్మిణి సహిత విరోణస్వామిని ప్రాకారోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ పథకం

### ఇంటి పట్టా మంజూరుకు చర్యలు - తహశీల్దార్ షర్మిల



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలు మేరకు క్రమబద్ధీకరణ పథకం కింద ఇంటి పట్టా మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ షర్మిల పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు నంబర్ 30 మేరకు ప్రభుత్వం జారీచేసిన క్రమ బద్ధీకరణ పథకం 2025 (రెగ్యుల రైజేషన్ స్కీమ్ -2025) కింద అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూములలో ఇల్లు కట్టుకున్న వారు ఎవరైనా ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకుంటే క్రమబద్ధీకరించి సంబంధించిన దారఖాస్తుదారడుకి ఇంటి పట్టాను మంజూరు చెయ్యాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ పథకం కింద 150 చదరపు గజాలు (స్క్వేర్ యార్డ్స్) లో ప్రభుత్వ స్థలాన్ని లో ఇల్లు కట్టుకున్న వారికి ఉచితంగా క్రమబద్ధీకరణ చేసి ఇంటి పట్టా మంజూరు చేస్తుందన్నారు. 150 చదరపు గజాలు కంటే పైబడి ప్రభుత్వ స్థలంలో నివాసం ఏర్పరచుకున్న వారు ఉంటే ప్రభుత్వం నిర్దేశించిన మేరకు బేసిక్ వ్యాల్యూ ధరను చెల్లిస్తే వారికి ఇంటి పట్టాను క్రమ బద్ధీకరణ చేయడం జరుగుతుందని తహసిల్దార్ షర్మిల తెలిపారు.

## నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నాటు సారా తయారు చేసినా, అమ్మకాలు జరిపినా ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర హెచ్చరించారు. నవోదయం కార్యక్రమంలో భాగంగా సోమవా రం మండల పరిధిలోని షేక్షానిపల్లి తండాలో నాటు సారా దుష్ప్రభా వాలపై ఇన్స్పెక్టర్ రవిచంద్ర ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు నాటు సారాకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. నాటు సారా తాగితే కలిగే అనర్థాలను, దుష్ప్రభావాల పట్ల ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ సత్ ప్రవర్తన తో మెలగాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచామని, తిరిగి నేరాలకు పాల్పడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని గుర్తు చేశారు. సారా తయారీదారులు, వారికి బెల్లం సరఫరా చేసే వారు, నాటు సారా అమ్మే వారి సమాచారం స్థానికులు తెలిపితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఇన్స్పెక్టర్ రవిచంద్ర తెలిపారు. గ్రామ సర్పంచ్ పల్లె లింగన్న మాట్లాడుతూ సారా తాగితే ఆరోగ్యం క్షీణించి, కుటుంబం పరంగా లేని సమస్యలు ఉత్పన్నమవుతాయని సూచించారు. వీఆర్వో ఉల్లిగప్ప మాట్లాడుతూ సారా తయారీకి, విక్రయాలకు దూరంగా ఉండి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం నవోదయం గోడ పత్రికలను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై వీరస్వామి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రషర్ రాళ్లు పడి యువకుడు మృతి

**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని జక్కలచేరువు గ్రామ శివారులో గల శివసాయి కంకర క్రషర్ లో రాళ్లు పడి సురేంద్ర (35) అనే యువకుడు సోమవారం మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు మండల పరిధిలోని తొండపాడు గ్రామానికి చెందిన సురేంద్ర శివ సాయి కంకర క్రషర్ లో కూలిగా పనిచేస్తు జీవనం సాగిస్తున్నారు. రోజు వారిగానే సోమవారం కంకర క్రషర్ మిషన్ వద్ద పనిచేస్తుండగా పెద్ద రాళ్లు తలపై పడటంతో యువకుడు అక్కడక్కడే మృతిచెందాడు. మృతుని బార్య కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఏస్ఐ సురేష్ సంఘటన స్థలం చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. **మృతుని కుటుంబాన్ని పరామర్శ :** కంకర క్రషర్ లో రాళ్లు పడి మృతి చెందిన సురేంద్ర కుటుంబాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు గుత్తి టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా అధైరపడొద్దు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# ఎట్టకేలకు మండల పరిషత్ షాపింగ్ రూముల వేలం

### ప్రచారం లేకపోవడంతో నామమాత్రపు ఆదాయం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన 8 షాపింగ్ రూములను ఎట్టకేలకు ఎంపీడీఓ కొండన్న ఆధ్వర్యంలో సోమవారం వేలం వేశారు. జిల్లా పరిషత్ చైర్మెన్ పూల నాగరాజు సహకారంతో మంజూరైన జిల్లాపరిషత్ డీడీయూపీఎస్పీ -2017 నిధులు (ఇందులో 70 శాతం జిల్లా పరిషత్, 30 శాతం మండలపరిషత్) రూ.25 లక్షలతో 2018 నవంబర్ 19వ తేదీన ఈ గదుల నిర్మాణానికి అప్పటి గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జడ్పీ చేర్మెన్ పూలనాగరాజుతో కలిసి భూమిపూజ చేశారు. తదనంతరం ఎన్నికల హడావిడి, ఎన్నికల కోడ్ రావడంతో నిర్మాణాలు పూర్తి అయినా ప్రారంభానికి నోచుకోలేదు. ఎన్నికల అనంతరం వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో అప్పటి ఎంపీపీ భారతి భర్త, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎవరికి తోచిన విధంగా వారు రూములు ఆక్రమించుకుని, తమ తమ వ్యాపారాలు చేసుకున్నారు. వాటి వేలం గురించి అధికారులు కూడా పట్టించుకోలేదు. అలా పెండింగ్ వడిన షాపింగ్ రూములను 2024 ఎన్నికల సమయంలో అధికారులు స్వాధీనం చేసుకుని, తాళాలు వేశారు. కాలం కలిసిరాకనో, లేక పాలకులు మరియు అధికారుల నిర్లక్ష్యం వల్లనో వేలం వేసి కెటాయించాల్సిన గదుల అంశం అలా అలా వాయిదా పడుతూ వచ్చింది. అంటే సుమారు 5 సంవత్సరాలు మండలపరిషత్ ఆదాయానికి గండిపడింది. ఎట్టకేలకు ఆ గదులను ఎంపీడీఓ కొండన్న ఆధ్వర్యంలో మండలపరిషత్ కార్యాలయంలో వేలం వేసి బహిరంగ వేలంలో షాపింగ్ రూములు దక్కించుకున్న వారికి కెటాయించారు. ప్రభుత్వం నెలకు రూ.5 వేలు గా బాడుగ నిర్ణయించి,



వేలంలో షాపింగ్ రూము దక్కించుకున్న వారు వారంలోగా రూ.1.20 లక్షలు అడ్వాన్స్ చెల్లించాలని షరతు విధించారు. ఈ క్రమంలో జరిగిన వేలంలో వరుసగా 1వ రూము రూ.5,200 లకు గౌని ప్రతాప్ రెడ్డి, 2వ రూము రూ. 5,300 లకు గౌని శంకర్ రెడ్డి, 3వ రూము రూ.6, 100 కు హెచ్. వెంకటేశులు, 4వ రూము రూ.7,600 లకు ఎన్. రాఘవేంద్ర నాయక్, 5వ రూము రూ.7 వేలకు నరేష్ కుమార్, 6వ రూము రూ.5,100 కు దాదాపీర్, 7వ రూము రూ.5,300 లకు వెంకటేశ్ నాయక్, 8వ రూము రూ.5,100 కు సోమశేఖర్ లు దక్కించుకున్నట్లు ఎంపీడీఓ వెల్లడించారు. ఈ షాపింగ్ గదుల్లో కాటాయింపు దారులు తమ తమ వ్యాపారాలు మాత్రమే చేసుకోవాలని ఆయన తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు రుజువైతే, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, తక్షణమే గదుల కెటాయింపును రద్దుచేసి, స్వాధీనం చేసుకుంటామని ఎంపీడీఓ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మురళీ కృష్ణ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రవిచంద్రఆజాద్, మహేష్ తో పాటు వేలం పాటదారులు పాల్గొన్నారు. అయితే పూర్తి స్థాయిలో ప్రచారం చేయకపోవడంతో 3 రూములకు తప్ప మిగిలిన గదులకు సరైన పోటీ లేక మండల పరిషత్ కు అంతంత మాత్రంగానే ఆదాయం సమకూరింది. అదియును 11 గంటలకు జరగాల్సిన వేలం మద్యాహ్నం 2.45 గంటలకు ప్లారంభం అయింది. చాలా మంది ఎంపీటీలు, సర్పంచ్ లకు కూడా సమాచారం లేకపోవడంతో పోటీతత్వం లేకపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### మా రైతుల బాధలు, అభ్యంతరాలు

# పరిగణలోకి తీసుకోండి

▸▸ మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు సోమవారం మంత్రి నిమ్మల రామానాయుడు గారిని కలిసి.. రైతులు ప్రతిపాదించిన అన్ని అంశాల గురించి వివరించారు. తీవ్ర కరవు ప్రాంతమైన రాప్తాడు నియోజకవర్గంలో గతంలో నీరు లేక వలసలు ఉండేవన్నారు. హంద్రీ-నీవా నీరు వచ్చిన తర్వాత తిరిగి ఈ ప్రాంతం వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు. హంద్రీ నీవా కాలువ వెంబడి 38 చెరువులకు నీరు ఆగితే చాలా నష్టపోతారన్నారు. అన్ని చెరువులకు నీరందడంతోపాటు భూగర్భ జలాలు తగ్గకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి రామానాయుడు స్పందిస్తూ కచ్చితంగా రైతులు చెప్పిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు...

**జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం ఇవ్వండి**

జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత మంత్రి రామానాయ్నుడుకు విజ్ఞప్తి చేశారు. 2018లో అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు మీద నమ్మకంతో భూములిచ్చిన రైతుల్లో చాలా మందికి ఇప్పటికీ పరిహారం అందలేదన్నారు. యూపీపీ కాలువకు సంబంధించి భూసేకరణకు మొత్తం రూ.50.00 కోట్లకు గాను రూ.4.86 కోట్లు గతంలో చెల్లించారన్నారు. ప్రస్తుతం రూ.14.50 కోట్లకు సీఎఫ్ఎంఎస్ ద్వారా భూసేకరణ చెల్లింపుల కోసం బిల్లులు అప్లోడ్ చేశారన్నారు. వెంటనే ఈ రూ.14.50 కోట్ల నిధులు విడుదల చేసి రైతులకు ఇవ్వడంతో పాటు ప్రాజెక్ట్ పనులకు కూడా నిదులు మంజూరుచేసి పనులను పునః ప్రారంభించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. ఇటీవల భారీ వర్షాలకు తెగిపోయిన కనగానపల్లి చెరువు మరమ్మతుకు, నడిమివంక రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి రామానాయుడు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతులకు పరిహారం చెల్లించేలా వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ ప్రాంతంలో ప్రజల కోసం పరిటాల కుటుంబం ఎంతో కోల్పోయిందని.. ఇప్పుడు అదే ప్రజల కోసం విజ్ఞప్తి చేస్తున్నారని.. వారి నుంచి వచ్చే ఏ అంశమైనా సరే వెంటనే స్పందించాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు పరిహారం ఇవ్వడంతో పాటు పనులు కూడా ప్రారంభమయ్యేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### -4 లక్షలు ఆస్తి నష్టం - ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన చెందిన బాధితుడు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం అయిన సంఘ టన సోమవారం మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో చోటు చేసు కుంది. హాజీవలి ఇంటిలో నుంచి పొగలు వస్తుండడంతో స్థానికులు గమ నించి ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది ధర్నా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పి ప్రయత్నం చేశారు. జరిగిన ప్రమాదంలో నిండు గ్యాస్ సిలిండర్ ఉండి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో చుట్టుపక్కల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఫైర్ అధికారుల వివరాల మేరకు... చుక్కలూరు గ్రామానికి చెందిన హాజీ వలి ఇళు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి ఇళ్లు అంత దగ్ధమైందని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పడం జరిగింది. అప్పటికే ఇంట్లోని వస్తువులు, నిత్యావసర వస్తువులు, ద్విచక్ర వాహనం తో పాటు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి అని తెలిపారు. గ్రామ కార్యదర్శి రవి ఘటన స్థలానికి చేరుకుని జరిగిన నష్టాన్ని పరిశీలించారు. దాదాపు 4 లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. దీంతో చేసిన కష్టమంతా బూడిద పాలు అయిందని బాధిత కుటుంబ సభ్యులు బోరున విలపించారు. తమ నివాసం కోల్పోయామని భారీగా ఆస్తి నష్టం జరిగిందని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. హాజీ వలీ బండల పరిశ్రమలో ప్రతిరోజు కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవారు.

## చీటీల పేరిట రూ.3 కోట్లు టోకరా..

### న్యాయం చేయాలని పోలీసులుకు ఫిర్యాదు చేసిన బాధితులు



**గుత్తి, మేజర్ న్యూస్ :** చీటీల పేరిట మోసం చేసిన వారిని అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని సూరశింగ పల్లేకు చెందిన బాధితులు సోమవారం సిఐ కు పిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు గుత్తి టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణ పోలీసు స్టేషన్ కు విచ్చేసి బాధితులకు అండగా సిఐ వేంకటేశ్వర్లు కు సమస్యను తేలియజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సూరశింగన పల్లేకు చెందిన అంజలి, పురుషోత్తం దంపతులు చీటీలు నడిపించేవారన్నారు. కొద్ది రోజులు చీటీలు ఎత్తిన వారికి సక్రమంగా డబ్బులు చెల్లిస్తూ అందరిని నమ్మించేవారన్నారు, కాలక్రమేణా రూ లక్షల్లో పెద్ద చీటీలు నిర్వహించి ఎత్తిన వారికి సూమారు 150 మందికి డబ్బులు చెల్లించకుండా సుమారు రూ.3 కోట్లతో పారిపోయారని బాధితులు వాపోయారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని వారితో తమ డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని తెలిపారు. **అండగా ఉంటాం :** చీటీలు పేరుతో మోసాపోయిన బాధితులకు గుమ్మనూరు కుటుంబం అండగా ఉంటుందని గుమ్మనూరు నారాయణ తెలిపారు. మోసం చేసి పారిపోయిన చీటీల నిర్వహకులను అదుపులోకి తీసుకుని బాధితుల కు న్యాయం చేయాలని బాధితుల తో కలసి ఫిర్యాదును సిఐ, ఎస్ఐ కు అందజేశారు. ఫిర్యాదు చేసిన వారిలో సూరశింగన పల్లి గ్రామస్తులు, బాధితులు తదితరులు ఉన్నారు.

## నూతనంగా బన్సల్ క్లాసెస్ ప్రారంభం..

### విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాజస్థాన్‌లోని కోటా ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న బన్సల్ క్లాసెస్.. అనంతపురం జిల్లాలో తొలి బ్రాంచిని ప్రారంభించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఐఐటీ, జేఈఈ, నీట్ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల కోసం పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించాలన్న లక్ష్యంతో అనంతపురం నగరంలోని సంగమేశ్వర్ సర్కిల్‌లోని ఎస్‌బీఐ ట్రెజరీ బ్యాంక్, మూడవ అంతస్తులో రాజస్థాన్ కోటాస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నూతనంగా బన్సల్ క్లాసెస్ కోచింగ్ సెంటర్ నూతన బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవానికి బన్సల్ క్లాసెస్ కోటాస్ రాజస్థాన్ చెందిన ఎండీ, సీఈవో చీఫ్ మేనేజర్ షామీర్, హెచ్ఆర్ సర్ఫరోష్, అకాడమిక్ రవిప్రతాప్ సింగ్, కదిరి బ్లూమన్ విద్యాసంస్థ శివశంకర్, అనంతపురం జిల్లా డైరెక్టర్ మంజునాథ్ రెడ్డి, హైదరాబాద్ బ్రాంచ్ డైరెక్టర్లు హాజరై ప్రారంభించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో ఐఐటీ, జేఈఈ, నీట్ పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించడానికి విద్యా సామర్థ్యాలు కలిగిన అధ్యాపకులచే శిక్షణా తరగతుల కేంద్రాలను ఏర్పాటు చేశామని, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలో కూడా బన్సల్ శిక్షణ తరగతుల కేంద్రాలు కొన సాగుతున్నాయన్నారు. ఐఐటీ, జేఈఈ, నీట్ పోటీ పరీక్షలో విద్యార్థులు ర్యాంకులు సాధించడానికి సులభమైన పద్ధతిలో క్రమశిక్షణతో కూడిన శిక్షణా తరగతుల కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు తక్కువ ఫీజుతో శిక్షణ ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



## ఘనంగా సరస్వతి పూజ

**డి.హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ద్వితీ య సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు పూజా కార్యక్రమంలో ప్రీతం నిరంజన్ మాట్లాడుతూ మాకు చదువు చెప్పిన గురువులను ఎప్పటికీ మర్చిపోమని పరీక్షలో బాగా రాసి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని వస్తామని తెలిపారు అలాగే కాలేజీలో విద్యార్థి దశలో విద్యార్థులు అందరూ ఏదైనా పొరపాటు చేసి ఉంటే గురువులు పెద్ద మనసుతో ఆశీర్వదించి మమ్మలను దీవించాలని ప్రీతం నిరంజన్ కోరారు ఈ పూజ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజగోపాల్ ఉపాధ్యాయులు గంగాధర్ లోకేష్ సావిత్రి విద్యార్థులు సుహెల్. అనిల్ సాహిల్ పాల్గొన్నారు.

## యాదవులకు స్మశాన వాటికను కేటాయించాలని డిప్యూటీ తహసిల్దారు బసవ కుమార్‌కు వినతి



**డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని మురడి గ్రామంలో యాదవులకు స్మశాన వాటికను కేటాయించాలని సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉప తాసిల్దార్ బసవ కుమార్‌కు వినతి అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు, మురడి ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, నాయకులు పరంధామయ్య, యాదవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివమాలధారుల ఇరుముడి

### శివనామ స్మరణతో.. మార్మోగిన శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానం



**కూడేరు,మేజర్ న్యూస్ :** కూడేరు: మండల కేంద్రంలో వెలసిన జోడు లింగాల శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం శివ మాలా ధారణ తీసు కున్న శివ స్వాము ల ఇరుముడి కార్యక్రమాం జరిగింది, శివ స్వాములు శివనామ స్మరణతో దేవాలయం మారుమ్రోగిపోయింది. సుమారు 42రోజుల పాటు శివదీక్ష తీసుకున్న శివస్వాములు ఇరుముడులు కట్టుకుని శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. మాఘమాసం చివరి సోమవారం కావడంతో మండలం లోని భక్తులు అధిక సంఖ్యలో దేవాలయంనకు చేరుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం విశేషం. అనంతరం శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానం సమీపంలో శ్రీ పోనుగంటి విశ్వేశ్వరగుప్తా అనే శివభక్తుడు తన అన్నదానం సత్రంలో అన్నదానం చేపట్టారు. బొమ్మినేని సునీత, బొమ్మినేని రమేష్, కెసి నాగేష్, ఎన్. శ్రీనివాసులు, బాట వెంకటేషులు అనే శివభక్తులు అన్నదానం నకు సహాయం అందించారు.దేవాలయం ప్రాంతం శివనామస్మరణతో కిటకిటలాడింది.

## గ్రాడ్యుయేషన్ డే నిర్వహించిన : అంగన్వాడి ట్రైనర్స్




**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు రోజులపాటు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం, అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తున్న ట్రైనర్స్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి, ట్రైనర్లు ప్రసాద్,రమణ ప్రసాద్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ట్రైనర్ రమణ ప్రసాద్ మాట్లాడుతూ.. పిల్లలలో సృజనాత్మకతను పెంపొందిస్తూ , వారిని ప్రేరేపించడం కోసం ప్రతిరోజు కొన్ని ఆక్టివిటీస్ పిల్లలకు నేర్పించాలని ఉద్దేశంతో, వారిలో ఆసక్తిని పెంపొందించడం కోసం అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, అందులో భాగంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి వాటి యొక్క ప్రాముఖ్యతను అంగన్వాడి టీచర్లకు తెలియజేశారు, పట్టభద్రులైన అయిన అంగన్వాడీ టీచర్లకు గ్రాడ్యుయేషన్ పట్టాను అతిథుల ద్వారా అందింపజేశారు, అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు ఆరు రోజులపాటు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని అంగన్వాడి టీచర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రైనర్లు రమణ ప్రసాద్, ప్రసాద్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## 11స్థానాలు వచ్చినా జగన్ తీరులో మార్పు రాలేదు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆయనకు ప్రజలన్నా, ప్రజాస్వామ్యం అన్నా, ఎన్నికల కమిషన్ నిబంధనలన్నా లెక్కలేదన్నారు. ప్రజలు వైసిపికి ప్రతిపక్ష హోదా లేకుండా చేసినా కూడా ఆయనకు బుద్ధి రాలేదన్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలని గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగలడం ఏంటని నిలదీశారు. అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేల వ్యవహారశైలి వారి దిగుజారుడుతనానికి నిదర్శనంగా కనిపించిందన్నారు. ఎవరైనా అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాడటం చూస్తుంటాం కానీ..ప్రతిపక్ష హోదా కోసం పోరాడే వారిని ఇప్పుడే చూశామన్నారు. జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రజా సమస్యలపై భాధ్యత లేదన్నారు. ప్రజా సమస్యల కన్నా జగన్‌కు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదానే ముఖ్యమా? అంటూ నిలదీశారు. ప్రతిపక్ష హోదా ఒకరిస్తే వస్తుందా అంటూ ప్రశ్నించారు. సభ్యత్వాలు రద్దవుతాయని హాజరు కోసం అసెంబ్లీకి వచ్చినట్టు ఉందని కామెంట్ చేశారు. వారికి ఎమ్మెల్యేలుగా ఉండటం ఇష్టం లేకపోతే రాజీనామా చేయాలన్నారు. ప్రజల పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అసెంబ్లీలో ఉండేవారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు.

## సబ్ రిజిస్ట్రార్ అవినీతిపై కూటమి సీరియస్

▸▸ మొదటి పేజీ తరువాయి

సైతం అవినీతి బురద అంటించడంపై అసహన వ్యక్తం చేసినట్లు బిజెపి వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇలాంటి అవినీతిపరుల పట్ల మేము ఎందుకు చెడ్డ పేరు తెచ్చుకోవాలి.... ఇక్కడి నుంచి ఆ అధికారిని బదిలీ చేయించి... మరో అధికారిని నియమించుకుందామని అంతర్గత సమావేశంలో పేర్కొన్నట్టు తెలుస్తోంది. ఎన్ డి ఏ కూటమినేతలకు మామూలు ఇస్తున్నామని రైటర్లు చెప్పుకోవడం పట్ల కూడా తీవ్ర ఆగ్రహోక్తులైనట్లు సమాచారం. వారి అక్రమార్చన కోసం ఎవరినైనా వాడుకుంటారా? ఎంతటికైనా బరితెగిస్తారా? అని ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

### అసెంబ్లీ సమావేశాల తర్వాత చర్యలకు సన్నద్ధం?....

అసెంబ్లీ సమావేశాల తర్వాత రిజిస్ట్రేషన్ కార్యాలయ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి చర్యలు తీసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా అక్కడ రిజిస్ట్రేషన్ అధికారి పై బదిలీ వేటు వేసి ఆ స్థానంలో మరో వ్యక్తిని నియమించుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు బీజేపీ వర్గాల ద్వారా తెలుస్తోంది. రైటర్ అవినీతిపై కూడా ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## వీరభద్రుని సేవలో తెలంగాణ ఆర్టీసీ ఎండి



**లేపాక్షి, మేజర్ న్యూస్:** ప్రసిద్ధి చెందిన లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయంను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరె క్టర్ సజ్జనార్ దంప తులు సోమవారం ఉదయం సందర్శించారు. వీరికి ఆలయ అర్చకులు, అన్నదాన సేవా ట్రస్ట్ సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి దేవుడు వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు చేసారు. అభిషే కార్చనలు, తీర్థప్రసాద వినియోగాలు, మహా మంగళారతి తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చారు. అన్నదానం సత్రంను ఇలాగే కొనసాగించాలని. ఆలయంకు వచ్చిన భక్తులు కూడా సత్రంలో అన్నం తిని సంతోషం వ్యక్తం చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. ముందుగా సత్రంలో ఏర్పాటు చేసిన కాంస్య అన్న పూర్ణేశ్వరి విగ్రహంను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు చేసారు. అన్నదాన సత్రం నిర్వహణ కోసం తనవంతు సహకారం అందిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అన్న దానం నిర్వహణకు రూ. 10 వేలు విరాళంను కమిటి సభ్యులకు అంద జేసారు. హిందూపురం పట్టణం ఆప్ గ్రేడ్ సిఐ సి.ఆంజనేయులు, స్థానిక యస్ఐ నరేంద్ర పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు వేశారు... డ్రైనేజీ మరిచారు

### దోమలతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ పట్టణంలో ఏ కాలనీలో చూసినా దోమల బెడద చాలా ఇబ్బందికరంగా, సాయంత్రం 6 అయింది అంటే చాలు మనిషి గోర్లతో గీకకోవడమే సరిపోతుంది. దోమలకు నిలయంగా కనేకల్ మారిపోయింది, అధికారులు మాత్రం దోమల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్ట లేకపోవడం వలన ప్రజలు నానా రోగాలు వచ్చి ఇబ్బంది పడుతున్నారు. కనేకల్ పట్టణంలోని పాత మటన్ మార్కెట్ వద్ద సిమెంట్ రోడ్డు వేసి ఎనిమిది నెలలు అయింది, రోడ్డు పక్కన డ్రైనేజీ కాలువ వేయడం మరిచిపోయారు. దాని వలన ఇక్కడ చాలా ఇబ్బందికరంగా ఉందని, ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నార, దోమలు ఎక్కువగా ఉండడం వల్ల అనేక రోగాలు సోకే అవకాశాలు ఉన్నాయి. వివిధ రోగాల బారిన పడుతున్నామని ఆ కాలనీవాసులు తమ గోడు మొరపెట్టుకున్నారు. రోడ్డుకు ఇరువైపులా మురిక కాలువ లేని కారణంగా ఇరువైపులా పందికొక్కులు సీసీ రోడ్డు కింద మట్టి తీయడం వలన ట్రాక్టర్లు ఆటోలు తిరిగినచో రోడ్డు డ్యామేజ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది రోడ్డు ఇరువైపులా మురికి నీరు ప్రభవించడంతో ఇక్కడ దోమలు వ్యాప్తి చెందే ఎక్కువగా ఉంది, దీని వల్ల అనేక రోగాలు వచ్చే అవకాశం ఉంది అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆ కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురికి కాలువలు వేసే వరకైనా ఉన్న కాలువలను శుభ్రపరచాలని దోమల వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయించాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

## శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి వేడుకలు

▸▸ మొదటి పేజీ తరువాయి

కులోత్తుంగ చోళుని కాలమున తపోశక్తి సంపన్నులైన మునుల శక్తిపాతములచే ప్రతిష్టింపబడినది. ఈ దివ్య లింగం అనన్య సామాన్యమైన, మహాశక్తి సమనితమై, భక్తుల కోర్కెలను ఈడేరుస్తూ తేజోమయమై విరుజిల్లుచున్నది. **దర్శన ఫలితం :** పవిత్ర మరకత లింగం నుండి వెడలిన శక్తి పుంజములు సోకిన యెడల అనేక శరీరక, మానసిక రోగములు నయమగునని, సంతాన ప్రాప్తి, సకల అభీష్ట సిద్ధి కలుగునని, స్వామిని సేవించువారు భక్తి, జ్ఞాన వైరాగములతో ఆత్మజ్ఞానం పొంది మోక్ష ప్రాప్తికి అర్హులగుదరని ప్రతీతి. 26వ తేదీ బుధవారం జరుగు పూజా కార్యక్రమంలు ఉదయం 5:30నుండి పుణ్యహావాచనాది కార్యక్రమాలు 7 నుండి 9 గంటల వరకు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన, నైవేద్యం మహా మంగళహారతి. 11:08 నిమిషాలకు శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం మరియు ప్రసాద వితరణ. సాయంత్రం నాలుగు గంటలకు శివపార్వతులను పుర వీధుల గుండా ఊరేగింపు, రాత్రి 10 గంటలకు లింగోద్భవ కాలానంతరం వరకు రుద్రాభిషేకం జరుగును. తదనంతరం తెల్లవారుజాము వరకు సకల దేవాలయ భజన బృందాలచే శివనామ సంకీర్తనతో భజన కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి అక్కిరెడ్డి, వంశ పారంపర్య అర్చకులు, భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని నిర్వహించెదరు.

# మహాశివరాత్రికి ముస్తాబైన శైవక్షేత్రాలు





**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గం లోని పలు శైవక్షేత్రాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబయ్యాయి. బుధవారం రాత్రి జరిగే జాగరణ రోజున రాత్రంతా మేల్కొని భక్తులు ఆశేషంగా తరలివచ్చి దైవదర్శనం చేసుకోవడం ఆనవాయితీ. ఇప్పటికే ఆయా ఆలయ కమిటీలు కూడా భక్తుల దర్శనార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొక్కులు వున్న కొంతమంది బెల్లం పానకం పంపిణీ చేస్తే, మరి కొంతమంది రాత్రి వేళ అల్పాహారం ఉచితంగా అందించి తమ భక్తిని చాటుకుంటారు.

## ప్రసిద్ధి గాంచిన శైవాలయాలు

నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన శివాలయాలు చాలా వున్నాయి. పట్టణంలోని జంబుకేశ్వర స్వామి దేవాలయం, బళ్ళారి రోడ్డులోని నీలకంఠేశ్వర స్వామి దేవాలయం, శ్రీరాజ విద్యాశ్రమంలోని పాదరసలింగం, బసవేశ్వరస్వామి ఆలయం, నగరేశ్వరస్వామి ఆలయం,



చంద్రమౌళేశ్వర స్వామి ఆలయాలతో పాటు మండలం లోని మద్దానేశ్వరస్వామి ఆలయం, లింగాల బండపై వెలిసిన పశుపతినాథుని ఆలయం, గుమ్మగట్టలోని తాళ్లకర వీరభద్రస్వామి ఆలయం, డి.హీరేహాళ్ మండ లంలోని గవిశిద్దేశ్వరాలయం, బొమ్మనహాళ్ మండలం లోని సంగమేశ్వరాలయం, కణేకల్లు మండలంలోని చిక్కణ్ణేశ్వరాలయం వున్నాయి.

## స్వయముద్భవ లింగం జంబుకేశ్వరాలయం

పట్టణంలో వెలిసిన అతిప్రాచీన ఆలయాల్లో జంబుకేశ్వ రాలయం అత్యంత ప్రసిద్ధి చెందింది. శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయం పక్కనే వెలిసిన జంబుకేశ్వరుడు స్వయముద్భవ లింగమని పూర్వీకులు చెబుతారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని ఈ ఆలయంలో రెండురోజుల పాటు అభిషేకం, పుష్పాలం కరణ, యామ ముల రుద్రాభిషేకం, లక్షబిల్వార్చన, గంధాభిషేకం, తైలాభిషేకం, రుద్రసాకార హెూమం, మహామంగ ళహారతి తదితర పూజలు నిర్వహిస్తారు.

## దేశంలోనే తొలి పాదరసలింగం:

రాయదుర్గం పట్టణంలోని శాంతినగర్ శ్రీరాజ విద్యాశ్ర మంలో పాదరసంతో తయారు చేసిన శివ లింగాన్ని దేశంలోనే ప్రప్రథమంగా 1974లో అప్పటి ఆశ్రమ పీఠాధి పతి జీవన్ముక్తస్వాములు, జడసి ద్దేశ్వర సరస్వతీ స్వాముల వారు ప్రతిష్ఠించారు. అనంతరం హరిద్వార్ లో ప్రతిష్ఠించిన పాదరస విగ్రహందేశంలో రెండవదని ఆశ్రమ పీఠాధిపతి వాసుదేవానంద సరస్వతీ స్వామి తెలిపారు. జీవన్ముక్తస్వామి రసవాదుల్ని పిలిపించి రెండు నెలలు అహర్నిశలు కృషి చేసి రుద్రమంత్ర జపాలతో ఏడు కిలోల పాదరసాన్ని మూలికాదులతో ఘనీభవింప చేసి లింగాకృతిగా మార్చారు. ఈ లింగం 14 సెం టీమీటర్ల ఎత్తు, 25 సెంటీమీ టర్ల చుట్టుకొలత కలిగి ఉంది. పాణిపటాన్ని మాత్రం నల్లరాతి తో కర్ణాటకలోని రాణిబెన్నూ రులో తయారు చేయించి ప్రతిష్ఠించారు.





## అరుదైన పశుపతినాధుని ఆలయం

మండల పరిధిలోని చదంగొల్లల దొడ్డి గ్రామ సమీపంలో ప్రశాం తమైన లింగాల బండ (కొండ) పై వెలిసిన పశుపతినాధుని ఆలయం దేశంలో మరెక్కడా లేదని జనశృతి. నేపాల్ తర్వాత మన దేశంలో ఇక్కడ మాత్రమే వెలిసిన లింగాన్ని పశుపతి నాథుడని, చతుర్ముఖేశ్వరు డని భక్తులు కొలు స్తారు. 18 వశతాబ్దంలో ఈ ఆలయాన్ని నిర్మించారని చరిత్ర వెల్లడిస్తోంది. ఏకరాతి శిలతో శివలింగానికి నాలుగు వైపులా నంది విగ్రహాలుండడం ప్రత్యేకమైన విశిష్టత.

## మహిమాన్వితుడు మద్దానేశ్వరుడు

భక్తులకు తన మహిమలు చూపిన మహిమాన్వితుడు మద్దానేశ్వరుడు. మండలంలోని 74 ఉడేగోళం గ్రామ సమీపంలో వెలిసిన మద్దానేశ్వరస్వామి భక్తులకు వరప్ర దాయినిగా నిలుస్తున్నారు. 18వ శతాబ్దంలో స్వామివారు మిట్ట మధ్యాహ్నం ఈ ప్రాంతానికి వచ్చి కొలువుదీర డంతో మద్దానేశ్వరుడని భక్తులు ఆరాదిస్తున్నారు. శివరా త్రిని పురస్కరించుకుని ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక్కడ మహాశివరాత్రి అనంతరం రథోత్సవం, 10 రోజుల పాటు పశవుల జాతర కూడా జరగడం విశేషం.

## భూలోక కైలాసం... గవిశిద్దేశ్వరం

డి.హీరేహాళ్ మండలంలోని సిద్దాపురం వద్ద కొండల్లో వెలిసిన పవిత్ర క్షేత్రం గవిశిద్దేశ్వర ఆలయం. సుంద రమైన కొండల మధ్య వున్న ఈ అందమైన ప్రదేశం ప్రకృతి సౌందర్యంతో భూలోక కైలాసాన్ని తలపిస్తోంది. కన్నడంలో గవి అంటే గుహ అని అర్థం. ఈ క్షేత్రం పరమ సుఖాదంలో లోకోపకారం చేసే కైలాసమని, భూలోక వాసులను ఉద్దరించే పరమేశ్వరుని నిజ నివాసమని ప్రజలు విశ్వసిస్తున్నారు. మహాశివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయ ఆవరణంలో వున్న 108 లింగాలను భక్తులతో జలాభిషేకం చేయించడం ఇక్కడి ప్రత్యేకత. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భం గా ఆంధ్ర ప్రాంతం నుండే కాక కర్నాటకలోని బళ్ళారి, చిత్రదుర్గం, బెంగళూరు, గంగావతి తదితర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు.

# రమేష్ గౌడ్‌ను అభినందించిన వైఎస్ జగన్





**అనంతపురం మేజర్ న్యూస్ :** నైతిక విలువలతో కూడిన రాజకీయాల తో.. పార్టీలో యువతను చురుకైన కార్యకర్తలుగా పని చేసేవిధంగా తీర్చిదిద్దడంలో మార్గదర్శిగా నిలిచి ఇంటర్నేషనల్ అవార్డు అందుకోవడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. బీసీ రమేష్ గౌడ్‌ను అభినందించారు. వెల్డన్ రమేష్.. అంటూ ప్రోత్సహించారు. ఇటీవల దుబాయ్ కేంద్రంగా వైసీపీ బీసీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్, అనంతపురం జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సంస్థ ద్వారా ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. సోమవారం తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో అధినేత వైఎస్ జగన్‌ను రమేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు వచ్చిన అవార్డును అధినేత వైఎస్ జగన్‌కు రమేష్ గౌడ్ చూపించారు.

# మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం..

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

**రథోత్సవం రోజు భక్తాదులు 12 గంటలకే చేరుకోవాలి**

**సమస్యలు తలెత్తకుండా గట్టి పోలీసు బందోబస్తు**

**ఆలయ కమిటి చైర్మన్**



**లేపాక్షి ,మేజర్ న్యూస్:** లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయం నందు ఈనెల 25 నుండి మార్చి 1వ తేది వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్, ఈఓ నరసింహమూర్తి పేర్కొన్నారు. సోమవారం సాయం త్రం లేపాక్షి దేవాల యం ఆవరణం నందు మహా శివరాత్రి ఉత్సవాలపై విలేకర్లు సమావేశంను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉత్సవాలను తిలకించడానికి వచ్చే భక్తాదులకు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. నీటి సమస్య తలెత్తకుండా ప్లాంట్సు ఏర్పాటు చేస్తామని, ఆలయం లో విద్యుత్ సమస్యల రాకుండా విద్యుత్ శాఖ వారు దేవాల యంకు మాత్రమే ప్రత్యేక ట్రాన్స్ఫర్మర్ను ఏర్పాటు చేసార న్నారు. 26వ తేది శివరాత్రి రోజున స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యా క్రమాలు, భక్తిరస గీతాలు, మిమిక్రీ, సంగీత విభావరి తదితర కార్యక్రమాలు జరుగు తాయని తెలిపారు. 27 రథోత్సవం రోజు శివ పార్వతుల బ్రహ్మరథోత్సవంను అత్యంత సుందరంగా పూల అలం కరణతో అలంకరిం చడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రథోత్సవం 1 గంటకు ప్రారంబిం చాల్సి వుందని అయితే భక్తాదులు 12 గంటలకే ఆలయ ఆవరణంకు చేరుకోవాలని తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేకంగా తూర్పు ద్వారం నుండి దర్శనం వుంటుందన్నారు. అయితే ఉత్సవాలు పూర్తి అయ్యేదాకా భక్తులకు అభిషే కార్చన, అర్చనలు, ప్రత్యేక పూజలు బయటే నిర్వహిం చడం జరుగుతుం దన్నారు. అదేవిధంగా మెడికల్ క్యాంపులు, ప్రభుత్వ అంబులెన్సు తో పాటు ప్రైవేటు అంబులెన్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ఉత్సవాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామ న్నారు. భక్తులందరికి అన్నదానం ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ ఉత్సవాలను దిగ్విజ యంగా నిర్వహించ డానికి అందు భాగస్వాములై అందరి సహకారం వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చ కులు, దేవాదాయ, పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహిద్దాం

**అసాంఘిక శక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశాం**

**హిందూపురం డీఎస్పీ మహేష్**



**లేపాక్షి, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదిన వేడుకలను ప్రశాంతంగా నిర్వ హిద్దామని హిందూ పురం డిఎస్పి మహేష్ పిలుపునిచ్చారు. సోమవారం సాయం త్రం లేపాక్షి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లేపాక్షి కి చెందిన అన్ని మతాల పెద్దలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకుల తో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా డిఎస్పి మహేష్ మాట్లాడుతూ మహా శివరాత్రి ఉత్సవాలలో ఎలాంటి సంఘటనలో చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసు కున్నామని, అసాం ఘిక శక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అనంతరం మాట్లాడిన ఆలయ కమిటీ చైర్మన్ రమా నందన్ శివరాత్రి జాగరణ రోజున ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి లేపాక్షి శివరాత్రి ఉత్సవాలను విజయంగా ముగిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ జనార్ధన, లేపాక్షి ఎస్సై నరేంద్ర, చిలమత్తూరు ఎస్సై మునీర్ అహ్మద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయండి

## - మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలను విన్నవించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

**మడకశిర మేజర్ న్యూస్:** రాష్ట్ర సచివాలయంలోని మంత్రుల కార్యాలయం లో నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు, రాష్ట్ర రోడ్డు రవాణా , క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ను ను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రులతో పలు సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. మడకశిర నియోజకవర్గంలోని సాగునీటి తాగునీటి సంబంధించిన పలు అంశాలపై వారు మంత్రులను విన్నవించారు.. నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పలు నీటి ప్రాజెక్టులను త్వరితగతున్న పూర్తి చేసి ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలని మంత్రి నిమ్మల రామానాయుడు ను వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నియోజకవర్గం లో అవసరమైన పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారు మంత్రులతో చర్చించి, నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మంత్రులను విన్నవించారు. అనంతరం మంత్రులు సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.



## శివాలయాల వద్ద సౌకర్యాలు కల్పించండి

### - నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: మహా శివరాత్రిని పురస్కరించుకుని శివాలయాల వద్ద సౌకర్యాలు కల్పించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని మొదటి రోడ్ శివాలయంను మేయర్ మహమ్మద్ వసీం సందర్శించారు. ఈ సందర్భంగా శివరాత్రి వేడుకల సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణ,లైటింగ్,త్రాగునీటితో పాటు అవసరమైన ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని చ అధికారులకు సూచించారు. అదే విధంగా ఆలయ కమిటీతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొదటి రోడ్డు శివాలయం వద్ద సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ కోరడంతో ప్రతిపాదనలు సిద్ధం చేసి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మహాశివరాత్రి కావడంతో నగరంలోని అన్ని శివాలయాల వద్ద ముక్కులు తీర్చుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. మేయర్ వెంట కార్పొరేటర్లు శ్రీనివాసులు, కమల్ భూషణ్, ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, ఈఓ రమేష్ బాబు, ఆలయ ప్రతినిధులు నరేంద్రచౌదరి, రాజు, మని స్వామి, నాయకులు రామచంద్ర, దాదా ఖలందర్, కాకర్ల శీనా , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మమాంబ ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన సీఐ



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు తిమ్మమ్మ మర్రి వాన వద్ద మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనం కోసం భర్తలు తరలివస్తారు. సందర్భంగా ఆలయం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను సోమవారం కదిరి రూరల్ సీఐ నాగేంద్ర, ఎస్ ఐ లు వలి భాష, నరసింహుడు లు పరిశీలించారు. భక్తులను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకూడదని, జేబు దొంగల పట్ల నిఘా ఉంచాలని సిబ్బందిని రూరల్ సిఐ సూచించారు. ఉత్సవాలు జరిగే మూడు రోజులు పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు.

## పుట్లూరులో అన్నదానం



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీ ల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్ర హ్మేంద్ర స్వామి గుడి వద్ద 71 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చినట్లు దాతలు తెలియజేశారు. పురాతనమైన గుడి అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఓబులేసు,వెన్నపూస నారాయణరెడ్డి,బిజెపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 58 పిటీషన్లు - డిఎస్పీ

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఆదేశాలతో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ 58 పిటీషన్లు డీఎస్పీ స్వీకరించి అర్జీలను పరిశీలించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తో పాటు ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.



## కృత్రిమ అవయవాల కోసం దరఖాస్తు చేసుకోండి

### - హిందూపురం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహకార సంస్థ, అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లాలోని వికలాంగులకు కృత్రిమ కాలు అమర్చుట కొరకు దరఖాస్తు చేసుకోవాలని సత్య సాయి జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు పిలుపుమేరకు మార్చి 2వ తేదీ లోపల ఫోన్ ద్వారా వారి పేర్లను రిజిస్టర్ చేసుకున్న వారి పేర్లను మార్చి నెల 2 వ వారంలో కొలతలు తీసుకుని 20 రోజుల తర్వాత 51 వేల రూపాయలు విలువచేసే ఆధునిక తక్కువ బరువు ఉన్న కృత్రిమ కాలు ఉచితముగా అమర్చుబడునని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీకాంత్ కోరారు. కృత్రిమ వెయిట్ లెస్ కాలు కావలసిన వారు 8639081464 , 9110353497, అనంతపురం లోని వికలాంగుల ఆఫీస్ యొక్క ఫోన్ నెంబర్ 08544 - 232380 ఈ నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలిపి రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు.

## ఘనంగా మాచిదేవ జయంతి వేడుకలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పురపాలక సంఘం పరిధిలోని నాలుగవ వార్డు బైపాస్ రోడ్డు మాచిదేవ సర్కిల్ నందు రజకుల కుల దైవమైన మడివాల మాచిదేవ జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని మాచి దేవా విద్య, వృత్తి మరియు సాంస్కృతిక సంఘం హిందూపురం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డిఇ రమేష్ కుమార్ పాల్గొని రజక సంఘ నాయకులకు రజక సోదరీ సోదరీమణులందరికీ మాచిదేవ జయంతి శుభాకాంక్షలు తెలియపరిచారు. అనంతరం రజక సంఘం ముఖ్య నాయకులను చైర్మన్ సత్కరించి కార్యక్రమ విశేషాలను తెలుసుకొని తన వంతు సహాయ సహకారాలని అందిస్తానన్నారు. మ్యూజికల్ చైర్స్ నందు గెలుపొందిన మహిళలకు పట్టుచీరలను చైర్మన్ చేతులకు బహుమతిగా అందజేశారు. అదేవిధంగా జయంతి ఉత్సవ కార్యక్రమంలో నాయకులుగా ఉన్నా రజక పెద్దలను కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచి దేవా విద్య వృత్తి మరియు సాంస్కృతిక సంఘం గౌరవ అధ్యక్షులు సిద్దేశ్వర్, అధ్యక్షులు జనార్ధన్, ఉపాధ్యక్షులు గుడ్డం నారాయణప్ప, కార్యదర్శి నరసింహప్ప, కోశాధికారి అగరబత్తి నరసింహమూర్తి, ఉప కార్యదర్శి కుల్లాయప్ప, లీగల్ అడ్వైజర్ సి మురళి ,అడ్వకేట్ మరియు వెల్డర్ ఓబులేసు, సూర్య కోచ్ మూర్తి ముదిరెడ్డిపల్లి రమణ, ఏపీ రజక సంఘ ఉపాధ్యక్షులు బి శివప్ప, పూలకుంట లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నిర్మాణం కోసం విరాళం అందజేత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో గాంధీ సర్కిల్ ఎదురుగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మాణం కోసం తమవంతుగా తూముకుంట చెక్ పోస్ట్ ఎస్ఆర్ మహేష్ కుమార్ రూ.2,01,116ల విరాళం అందించి ఫౌండర్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మహేష్ కుమార్ కీ శాశ్వత సభ్యత్వం గా నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.

## నేడు జాబ్ మేళా

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) ఆధ్వర్యంలో మైనార్టీ యువతి, యువకులకు నేడు నగరంలోని కోర్టు రోడ్ లో ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయం, రాయదుర్గం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ లో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ మైనార్టీ కార్పొరేషన్ జిల్లా కార్యనిర్వాహక సంచాలకులు డి .సుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ కి చెందిన ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన కులాలకు చెందిన యువతకు అర్హతను బట్టి హెచ్ టి టి పి ఎస్:// సీడాప్. ఏపీ. జి ఓ వి. ఇన్ వెబ్సైట్ నందు యూత్ రిజిస్ట్రేషన్ కాలంను క్లిక్ చేసి, కోర్స్ వివరాలు క్లిక్ చేస్తే వివిధ విభాగాలు చెందిన శిక్షణ కార్యక్రమాలు వివరాలు ఉంటాయని ఆయన తెలిపారు. జాబ్ మేళాకు సంబంధించి మరిన్ని సమాచారం కోసం జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం అధికారిని లేదా మైనార్టీ కార్పొరేషన్ జిల్లా ఈడిను నేరుగా సంప్రదించవచ్చునని, లేదా సెల్ నెం. 9849901138కు ఫోన్ చేసి సంప్రదించాలని ఈడి తెలిపారు.

## భూ సమస్య పరిష్కరించండి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 153లో గతంలో ధనికులకు ప్రభుత్వ భూమి ఇచ్చారని వాటిని రద్దు చేసి పేదలకు ఇవ్వాలని సోమవారం ప్రజా ఫిర్యాదులో తహ సిల్దార్ శోభా సువర్ణమ్మకు గ్రామ స్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే గ్రామంలో 15 ఎకరాలు గల ధనిక మహిళకు ప్రభుత్వం డి పట్టా పొందారని వాటిని కనీసం ఒక్కసారి కూడా పంటలు పెట్టిన పాపాన పోలేదన్నారు. ఇలాంటి ధనిక కుటుంబానికి చెంది నవారికి గల ఈ భూమి రద్దుచేసి పేదలకు పంచి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి నరసింహులు, ధనంజయ, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసిన పూర్వ విద్యార్థులు





**వజ్రకరూరు, విద్య మేజర్ న్యూస్ :** వజ్రకరూరు మండల కేంద్రం ఏపీ మోడల్ స్కూల్ లో సోమవారం వజ్రకరూరు కాటా వెంకటప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993- 94 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వజ్రకరూరు మండల విద్యాధికారి ఎర్రిస్వామి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మోనాలిసా, సామజిక సంఘాసేవకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 1993-94 పూర్వ విద్యార్థులు ప్రస్తుత పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసి ప్రోత్సహించడం చాలా సంతోషదాయకం, పాఠశాలలో చదువుతున్న 150 మంది విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్స్ , జామెంట్రీ బాక్సులు పంపిణీ చేసి విద్యార్థుల ను ప్రోత్సహించి వారు మరింత ఉన్నత చదువులు చదువుకోవడానికి మీరంతా కలిసికట్టుగా నిర్ణయం తీసుకోవడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు అంటే భయం లేకుండా రాసి రాష్ట్రస్థాయిలో వజ్రకరూర్ మోడల్ స్కూల్ ను ప్రథమ స్థానంలో నిలిపే విధంగా కష్టపడి ఇష్టంతో పరీక్షలు రాయాలని,రాష్ట్రస్థాయిలో అవార్డు వచ్చేలాగా మీరంతా కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మన్ హీదాయతుల్లా,పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ హనుమేష్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ ఎం పి హెచ్ ఈ ఓ , హాజీ పట్టా కాజా పీరా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సామాజిక కార్యకర్తలు బెంజిమెన్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి భారత సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత ఎంపీ మల్లికార్జున, పూర్వ విద్యార్థులు యం.రమేష్ కాంత్, మన్యం అనిల్, ఏఎన్ఎం సుకన్య, రామాంజనేయులు, ఎర్రిస్వామి, ధర్మరాజు, రంగస్వామి, హరినాథ్, మాజీ ఎంపిటిసి రామాంజనేయులు, శ్రీనివాసులు, ఐకెపి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు బసవన్న గౌడ్, భారతి, శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు రూ.2వేల కోట్లు కేటాయించాలని ఏపీ చేనేతకార్మికసంఘం జిల్లా అధ్యక్ష, ప్రదానకార్యదర్శులు పోలా లక్ష్మీనారాయణ, వెంకటనారాయణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు చేనేతల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వందృష్టికి తీసుకెళ్లాలని చేనేత కార్మికసంఘం నాయకులు సోమవారం ఆర్డీఓ మహేశ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో ఉందని ఈ కారణంగా చేనేత కార్మికులకు పనులు లేక చేసిన అప్పులు తీర్చలేక ఆకలి చావులకు ఆత్మహత్యలకు గురవుతున్నారన్నారు. సహకార సం ఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, నేతన్న నేస్తం రూ.24వేలు నుంచి రూ.36వేలకు పెంచి సొంత మగ్గం ఉన్నవారితోపాటు ఉపకులవృత్తుల వారికి కూడా ఇవ్వాలని డిమాండ్చేశారు. చేనేత రిజర్వేషన్ యాక్టు కఠినంగా అమలు చేయాలని, ప్రతి జిల్లాలోనూ చేనేత పార్కులను ఏర్పాటుచేయాలని, పండుగ సం దర్భంలో ఆప్కో ద్వారా 40శాతం రిబేటును చేనేత వస్త్రాలపై ఇవ్వాలని, చేనేత సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర చేనేత శాఖ మంత్రి నాయకత్వంలో అన్ని కార్మికసంఘాలతో ప్రతి మూడునెలలకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికసంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వెం కటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నంపల్లి శ్రీనివాసులు, కార్యవర్గసభ్యులు ఆదినారాయణ, పాలగిరిశ్రీదర్, శ్రీనివాసులు,బాలరంగయ్య, జింకాకేశవ, ద్వారాక పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

**-అర్బన్ సీఐ జయానాయక్**
**- కళాశాలలు, పాఠశాలలు, రద్దీ ప్రదేశాల్లో మొబైల్ ప్రసార మాధ్యమం ద్వారా అవగాహన**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఏపీకే ఫైల్స్ ఫ్రాడ్, ఫ్రాడ్ మెసేజెస్, డిజిటల్ అరెస్ట్, ఫేక్ లోన్ యాప్స్, కొరియర్ ఫ్రాడ్, ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ తదితర సైబర్ నేరాలపై మొబైల్ వినియోగదారులు అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలకు సులభంగా అడ్డుకట్ట వేయవచ్చని అర్బన్ సీఐ జయానాయక్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, జనం రద్దీగా ఉన్న స్టేట్ బ్యాంక్ వద్ద మరియు రూరల్ పరిధిలో ఉన్న కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన ఆధ్వర్యంలో మొబైల్ ప్రసార మాధ్యమం ద్వారా సోమవారం వీడియో ప్రసారాలు చేసి, విద్యార్థులకు, ప్రజలకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన సైబర్ నేరాల పట్ల వహించాల్సిన జాగ్రత్తల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ టి.విజయలక్ష్మి, రఘురామా మూర్తి, హెచ్ఎం. జయప్రదతో పాటు విద్యాసంస్థల అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# కైలాస పర్వత వాహనంపై ఊరేగిన భవాని శంకరులు

**- స్పటిక, రుద్రాక్ష మాల అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సాకే రమేష్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సకల ఏర్పాట్లు చేశారు. మాఘమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. వేకువజామునే స్వామివారికి పవిత్ర జలాలతో అభిషేకం గావించిన అనంతరం వివిధ రకాల సుగంధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం భవాని శంకరులు స్పటిక, రుద్రాక్ష మాల అలంకరణలో కైలాస పర్వత వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.



# బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న రాప్తాడు ఎమ్మెల్యే



**రామగిరి మేజర్ న్యూస్:** రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ గారి ప్రసంగంతో తొలిరోజు ప్రారంభం అయిన 2025- శాసనసభ బడ్జెట్ సమావేశాలకు సహచర శాసనసభ్యులతో కలసి రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ సోమవారం పాల్గొన్నారు.

# ఆద్య కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పలువురికి సన్మానం..



**రామగిరి మేజర్ న్యూస్:** ఇటీవల ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆద్య కార్యక్రమానికి అత్యంత ప్రజాదరణ కలిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు మంచి అవగాహన కల్పించారు. ఇలాంటి ఆధ్యా కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందానికి, స్కూల్స్ యాజమాన్యం మరియు సప్లయర్స్, వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్, మజ్జిగ ,బిస్కెట్స్ ప్యాకెట్స్ దాతృత్వం చేసిన దాతలకు సోమవారం రామగిరి పోలీస్ స్టేషన్ ఆవరణలో శాలువాలతో సత్కరించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు , మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, షిరిడి సాయి విద్యానికేతన్ అధినేత సి. ముత్యాలప్ప, దీక్షిత పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్ ,అక్షయ పాఠశాల కరస్పాండెంట్ సుదర్శన్ తదితరులను సన్మానించి ఎస్ఐ సుధాకర్ యాదవ్ అభినందనలు తెలియజేశారు.

# కాలభైరవ స్వామి విగ్రహప్రతిష్ట

**ధర్మవరం మేజర్ న్యూస్:**పట్టణంలోని రేగాటిపల్లి రహదారి ప్రక్కన గల కాలబైరవ స్వామి విగ్రహ ప్రతిష్టవేడుకలను సోమవారం ఆలయ కమిటి సభ్యులు అత్యంతవైభవంగా నిర్వహించారు. ఉదయం గంగపూజ, యాగశాల ప్రవేశం, జలదివాసం, అనుపూజా కార్యక్రమం అనంతరం గణపతి, నవగ్రహ, రు ద్ర, దీక్ష, సుదర్శనహోమాలను వేదపండితులు నిర్వహించారు. అనంతరం భక్తు బిలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నేడు ఇప్పేరులో నూతన మసీదు ప్రారంభం

**- హాజరు కానున్న ముస్లిం మతపెద్దలు**



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని ఇప్పేరు గ్రామపంచాయతీలో మండలంలోని ముస్లిం మత పెద్దలు నేడు నూతన మసీదు ప్రారంభిస్తున్నట్లు తెలిపార్ను మసీద్ నిర్వహకులు అల్లా బకాష్ మాట్లాడుతూ న్ను ఇప్పేరు గ్రామంలో ధాతల సహకారం తోదాదాపు 20 లక్షల వ్యయంతో నూతన మసీదు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు, నమా జ్ చేసుకోవడానికి వీలుగా విశాలమైన ప్రదేశం లో అన్ని హంగులతో, నిర్మించినట్లు, అలాగే నీటి సౌకర్యం, స్నానపు గదులు మరుగుదొడ్లు, నిర్మించినట్లు తెలిపారు, ఈ మసీదు ప్రారంభోత్సవానికి మండలం లోని మత పెద్దలు తో పాటు జిల్లా నలుమూలల నుంచి కూడా హాజరవుతున్నట్లు తెలిపారు, మత పెద్దలు, ప్రజలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై ప్రారంభోత్సవాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా కోరారు

# వికలాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి..



**రామగిరి మేజర్ న్యూస్:** టింబక్టు కలేక్టివ్ సహకారంతో ప్రతిభా వికలాంగుల సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం లీగల్ క్యాంపును సోమవారం పి. కొండాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు మహిళ లు మరియు వికలాంగులు పాల్గొనడం జరిగింది . ఈ సమావేశంలో వికలాంగుల చట్టాలు మరియు మేనరిక వివాహాలు , వారు పడుతున్న బాధలు గురించి సంఘం తరపున అవగాహనా నాటికను చేయడం జరిగింది. ఈ సమావేశానికి సుమారు 40 మంది సభ్యులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఎమ్మార్వో సార్.. మాపై ఎందుకు వివక్ష

**– మేము నిజాలు నిర్భయంగా రాసే పత్రికలో పనిచేస్తున్నాం**

**– ప్రభుత్వం గుర్తింపు కార్డు ఉన్న జర్నలిస్టులమే**



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో ని తాసిల్దార్ కార్యాలయం లో సోమవారం గ్రీవెన్స్ డే లో వర్కింగ్ సర్వే ఎమ్మార్వో షాబుద్దీన్ కు ఇళ్ల స్థలం కేటాయించాలని వినతి పత్రం అందించారు అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ బుక్కపట్నం మండలం పరిధిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ ప్రభుత్వ అక్రిడేషన్ గుర్తింపు పొందిన జర్నలిస్టులుగా మండలంలో పనిచేస్తున్నాము మండల పనిచేస్తున్న కొంతమంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించారు మేము వర్కింగ్ జర్నలిస్టులమే మాపై ఎందుకు వివక్ష ఆంధ్ర రాష్ట్రంలో ప్రచురింపబడుతున్న పత్రికలలో మా పత్రిక కూడా ఒక విలువైన స్థానాన్ని సంపాదించుకొని నేడు అనేక ప్రజా సమస్యల కోసం నిత్యం ఒక వారధిగా పనిచేస్తున్న పత్రికలో పనిచేస్తున్నాం, మండలంలో ఎన్నో సమస్యలపై గళం విప్పిన నేటి దినపత్రిక సూర్య ఒకటి అనేది తెలియజేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు మాకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గణేష్ , రవికుమార్, ఆవుల నాగరాజు, రాజేష్ కుమార్, సాయికుమార్, నరసింహ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరా , సాఫ్ట్ స్కిల్స్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడ్ యాప్ సంయుక్తంగా సీసీటీవీ ఇన్స్టలేషన్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు శ్రీ సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం స్కిల్ హబ్ లో ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ మక్బుల్ హుస్సేన్ , జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరి కృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఐటిఐ ఇంటర్ ,డిగ్రీ ,పాస్ లేదా ఫెయిల్ ఆ పైన చదివిన వారు ఈ కోర్సులను నేర్చుకోవడానికి అర్హులు. ఆసక్తి ఉన్న యువతి యువకులు తమ ఆధార్ లింక్ కలిగినా మొబైల్ నెంబర్ కలిగి ఉండాలి. కోర్సు 3 నెలలు ఉంటుందని శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కూడా కలగజేస్తామన్నారు. ఆసక్తి కలవారు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ను 7981541994సంప్రదించాలని కోరారు.

## మహాశివరాత్రి మహోత్సవాలకు ఆహ్వానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధానం ఆవరణలో ఈనెల 26న మహాశివ రాత్రి పర్వదినం సందర్బంగా శివలింగం విగ్రహ స్పర్శ దర్శనం,జలాభిషేకాలు జాగరణ మహోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని సోమవారం ఎస్ఐ మల్లికార్జున రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. 26న బుధవారం మహాశి వరాత్రి రోజున శివుడి చెంతనే భక్తుడు కార్యక్రమాల్లో భాగంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధానం ఆవరణలో శివాలయంలో కుంభమేళా పవిత్ర జలాలతో శివలింగంపై భక్తులు స్వయంగా అభిషేకాలు నిర్వహిం చి స్పర్శ దర్శనం ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి పూట జాగరణ కార్యక్రమాలలో భాగంగా చిన్నారుల భారత నాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శన, జానపద కళాకారుల భజనలు కోలాటం చెక్కభజన జక్కి బృందం నృత్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎస్ఐ మల్లికార్జున రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయు లు నాయుడు, శివాలయం నిర్మాణ దాత మహమ్మద్ రఫీ తెలిపారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరు ఫిర్యాదు



కదిరి, మేజర్ న్యూస్: అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేర సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా అగ్రిగోల్డ్ బాధితులు అత్తార్ మహబూబ్ బాషా, యం. షబ్బీర్ ఖాన్, ఆంజనేయులు, శంకర రెడ్డి, యన్. లక్ష్మారెడ్డి, ఉత్తన్న, ఆనంద బాబు, అల్లాబకష్ తదితరులు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్కు ప్రజా సమస్యల ఫిర్యాదు వేదికలో ఫిర్యాదు చేశారు. అత్తార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ " అగ్రిగోల్డ్ అనే సంస్థ వివిధ పథకాల పేరుతో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ఆశ చూపించి కోట్ల రూపాయలు డిపాజిట్ రూపేణా సేకరించి బోర్డు తిప్పేసింద న్నారు. దాదాపు 11 సంవత్సరాల నుండి అగ్రిగోల్డ్ బాధితులు కట్టిన డబ్బులు రాక సతమతమవుతున్నారని, చాలా మంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు మేనిఫెస్టో లో చెప్పిన మాట ప్రకారం వీలయినంత త్వరగా అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకొని కట్టిన డబ్బులు చెల్లించే ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి "మీ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం చేస్తాము" అన్నారన్నారు.

# సోలార్ భూముల కోసం ప్రజాభిప్రాయ సేకరణ

**నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరికొమ్మదిన్నె వద్ద తహసిల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపీడీవో అంజనప్ప ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ తీర్మానం కోసం సోలార్ భూముల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎవరైనా రైతులు వారి వారి సమస్యలు అర్జీల రూపంలో తనకు ఇచ్చినట్లయితే పై అధికారులకు తెలియజేస్తామని ప్రజాభిప్రాయ సేకరణలో తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రైతులు తెలిపిన వివరాల మేరకు తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూమి ఎటువంటి ఆధారాలు లేకుండా ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం మొదట పట్టాలు పంపిణీ చేసి తర్వాత సోలార్ కోసం భూముల సేకరణ చేస్తే బాగుండు అనే అభిప్రాయం తెలిపారు. చాలా వరకు భూములలో బోరు బావులు మామిడి తోటలు , నిమ్మ చెట్లు ఉన్నాయని తెలిపారు. మూగజీవాల కోసం కొంతమేర భూమి కేటాయించాలని తెలియజేశారు. గతంలో ఎన్.పి కుంట, కొత్తపల్లి, పెడబల్లి గ్రామాల్లో సోలార్ హబ్ కోసం సుమారు 7 వేల ఎకరాలు సేకరిస్తే అక్కడి ఆవులు , గేదెలు, మేకలు, గొర్రెలు ఇతర సన్నజీవాలు మేత కోసం



అరణ్యయాతన అనుభవిస్తున్నాయని ఇది చూడలేని చాలామంది రైతులు వీటినే నమ్ముకున్న రైతులు వాటిని అమ్ముకొని రోడ్డున పడ్డారన్నారు. ఎలాగైనా భూమి ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూడాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో అధికారులతో పాటు ఎంపీటీసీ తిమ్మారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు బాబ్జాన్, నాయకులు తిరుమల నాయుడు, ఓబుల్ రెడ్డి, రంగారెడ్డి, హనుమంత రెడ్డి, రమణ, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని నాగలగుడ్డం పాతూరు గ్రామంలో వెలసిన పురాతనమైన శివలింగం, శ్రీ ఆంజనేయ స్వామి, నంది విగ్రహం,నవ గ్రహాల విగ్రహాల పునః ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు కార్య నిర్వాహకులు నాగులగుడ్డం దాసరి వెంకట రమణ తెలియజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ దాదాపు రెండు వందల సంవత్సరాల క్రితం వెలసిన అత్యంత మహిమ గల పాతూరు నాగులగుడ్డం శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయాల పునర్ నిర్మాణం చేపట్టడం సంతోషకరమని తెలియజేశారు. నాగులగుడ్డం గ్రామంలో 200 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఉన్న గుడి శిధిలావస్థలో ఉన్న అతి పురాతనమైన గుడిని వేద పండితుల ఆధ్వర్యంలో శివలింగం ,నందీశ్వరుడు విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిపించారు.సోమవారం శివలింగం, నంది విగ్రహం విగ్రహ ప్రతిష్టలు నిర్వహించడం శుభ సూచికమని తెలియజేశారు.



విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వారికి పూర్వజన్మ సుకృతమని తెలియజేశారు. కార్యక్రమంలో దాసరి వెంకటరమణ వారి ధర్మపత్ని శ్రీదేవి, సూరన్న వారి ధర్మపత్ని రత్నమ్మ, ఈశ్వరయ్య వారి ధర్మపత్ని నాగలక్ష్మి, నారాయణరెడ్డి ,శ్రీనివాసులు , ఈశ్వరయ్య , పద్మనాభయ్య, ఎర్రి స్వామి, నల్లయ్య ,రాధాకృష్ణ, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

## రూ. 18 లక్షలతో నూతన సెక్షన్ ఆఫీస్ మంజూరు



అగలి మేజర్ న్యూస్: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కు నూతనంగా రూ. 18 లక్షల రూపాయలతో నూతన సెక్షన్ ఆఫీసుకు బిల్డింగ్ మంజూరైన ట్లు ఎ.డి.ఎం. రఘు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం సెక్షన్ ఆఫీసుకు భూమి పూజ కార్యక్రమం నిర్వ హించారు. ఈ బిల్డింగ్ కు పునాది పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న కంట్రోల్ రూమ్,సెక్షన్ ఆఫీస్ గదులు వర్షానికి కారుతుండడంతో విద్యుత్ సిబ్బంది విధుల నిర్వహణకు పలు ఇబ్బందులు పడుతుండేవారు. ఈ సమస్యను ఎమ్మెల్యే ఎమ్.స్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లడం తో యుద్ధ ప్రాతిపదికన రూ. 18 లక్షల రూపాయల నిధులతో నూతన సెక్షన్ ఆఫీసుకు బిల్డింగ్ మంజూరు చేయించడంతో అగలి విద్యుత్ సిబ్బంది ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. భూపతి, ఏ.డి.ఈ. యం.రఘు, లైన్ మాన్లు ఉమాపతి, నరసింహమూర్తి పాల్గొన్నారు.

## సంద్ గాడ్గే బాబా జయంతి ఉత్సవాలు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని గంగమ్మ ఘాట్ ధోబి వద్ద సోమవారం స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా జయంతి ని బహుజన ప్రజా పరిరక్షణ సేవాసమితి ఏపీ రజక సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు నాగభూషణ నాగేంద్ర, హనుమంతు, సుబ్బు, నరసింహులు, శ్రీనివాసులు, చరణ్, నాగేష్, సలీం, సుబేల్, అలీ, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొ న్నారు.

## కలిసి కట్టుగా పని చేద్దాం.. పార్టీని బలోపేతం చేసుకుందాం

**– వైసీపీ నేత సాకే శైలజానాథ్**



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలసి కట్టుగా పని చేస్తూ.. పార్టీని మరింత బలోపేతం చేసుకుందామని మాజీ మంత్రి వైస్సార్సీపీ నేత సాకే శైలజనాథ్ కోరారు.ముందుగా కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సన్మానించారు.బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో మాజీ మంత్రి వైస్సార్సీపీ నేత సాకే శైలజనాథ్ మాట మంతి నిర్వహించారు. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ..పార్టీ బలోపేతం వంటి విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పార్వతి, మాజీ జెడ్పిటిసి పెద్ద కొండయ్య, చదుళ్ల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నందినేని మల్లికార్జున, చికెన్ నారాయణస్వామి,జంతులూరు రాంమోహన్ రెడ్డి,సత్తి,అంజి భాస్కర్,వైస్సార్సీపీ నాయకులు, పాల్గొన్నారు.

## స్పేస్ కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్ డే

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి కుమ్మర వాండ్ల పల్లి లో వున్న స్పేస్ జూనియర్ కళాశాలలో సోమవారం ఫేరవల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరీష్ స్కూల్స్ అడ్వయిజర్ ప్రశాంత్, ప్రిన్సిపాల్ కిరణ్ లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి కళాశాలకు, తల్లిదం డ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యపై శ్రద్ధ వహిస్తేనే గమ్యం సాధ్యమవుతుందని తెలిపారు. కష్టపడికాకుండా ఇష్టపడి చదివితేనే మంచి మార్కులు వస్తాయని, అలాగే పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలి

**- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి 502 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోపే పరిష్కరించాలని, ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. జిల్లా అధికారులంతా జవాబుదారీ తనంతో అర్జీల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదని, మళ్లీ రీఓపెన్ కాకుండా నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అనంతరం భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించిన మీ ముఖ్య అవసరాలను సరిగ్గా గుర్తించండి, తెలివిగా నడుచుకోండి, ఆర్థిక క్రమశిక్షణ పాటించండి, బాధ్యతాయుతంగా అప్పు చేయి, టైంకి చెల్లించు, మంచి క్రెడిట్ స్కోర్ కొనసాగించు, మీ నెలసరి బడ్జెట్ ని ప్లాన్ చేసుకొని పొదుపు చేయండి అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, హౌసింగ్ పిడి సైలజ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిటిసి వీర్రాజు, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిఈఓ ప్రసాద్ బాబు, ఎల్డిఎం నర్సింగరావు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, అధికారులు, పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# నేలకొరుగుతున్న వృక్ష సంపద

**- వృక్ష సంపాదన కంటే డబ్బు సంపాదన ముఖ్యం.. - పట్టించుకోని అటవీ శాఖ ఉన్నత అధికారులు**



చిలమత్తూరు, మేజర్ న్యూస్ :మండలంలో పెద్ద పెద్ద వృక్ష సంపద తరిగిపో తుంది. కొందరు వృక్ష సంపదను పబ్లిక్ గా చెట్లను నరికి వేసి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఓవైపు మొక్కలు పెంచాలని ప్రభుత్వం కలెక్టర్లు ఇతర అధికారులు ప్రజలకు పిలుపునిస్తుంటే మండలంలోని కొంతమంది వృక్ష సంపదను కొల్లగొట్టడం వారికి ఆనవాయితిగా మారిందని మండల వాసులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. పర్యావరణ వేత్తలు

### కనుమరుగవుతున్న వృక్ష సంపద

బహిరంగంగా రవాణా అవుతున్న పట్టించు కోని నాథుడే కరువ య్యాడనీ ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రానికి కూత వేటు దూరంలోని పెద్ద పెద్ద వృక్షాలను తెగ నరికి మా గొడ్డలికి అడ్డు ఎవడు లే అంటూ వృక్షాలను యధావిధిగా అక్రమ రవాణా చేస్తున్న అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించు కోవడం లేదు. మండల కేంద్రంలో కొంతమంది వ్యాపా రులు ధనార్జన కోసం నిబంధనలు మితి మీరుతున్నారు. రోడ్ల వెంట ఉండే పొలాలపై తమ పేరు మీద చెట్టు నీడ పడుతుందని పంట సరిగా పడడం లేదని రైతులు ఫిర్యా దు చేస్తే కొమ్ముల వరకు మాత్రమే తొలగించుకోవాలని, అధికారుల అనుమ తిస్తారు. అలాంటిది వేప చింత అనేక రకం అయినటువంటి అతి భారీ వృక్షాలను అక్ర మార్కులు కొట్టే స్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా చెట్లు పెంచేవారు లేకున్నా ఇంత పెద్ద మొత్తంలో కలప ఏ లా రవాణా అవుతుందని స్థానిక ప్రజలు చర్చించుకుం టున్నారు. అక్రమ కల్ప రవాణాను అడ్డుకొని వృక్ష సంపదను కాపాడా ల్సిన అటవీ శాఖ అధికారులు మామూ లు మత్తులో మునిగి పోతున్నారు. కలప వ్యాపారం నుంచి అటవీ శాఖ అధికా రులు అక్రమ వసూళ్ల కు పాల్పడుతు న్నడంతో విలువైన కలపన కొల్లగొడు తున్నారు. ఎటువంటి అనుమతులు తీసుకోకుండా చెట్లు కొట్టి ఇతర రాష్ట్రాలకు మండల కేంద్రంలో ఉన్నటువంటి ఇటుక ఇటుక బట్టీలకు కల్పన అక్రమంగా రవాణా చేస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో ఏపుగా పెరిగిన పెద్ద చెట్లను రైతులు తమ పొలంలో పెంచుకున్న టువంటి అతిపెద్ద వృక్షాలను అక్రమా ర్కులు నరికి ఇటుక బట్టీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుం టున్నారు. చిలమ త్తూరు మండలంలో విచ్చలవిడిగా కలప కర్ణాటకకు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నా రు. పచ్చని చెట్లు ను ఎక్కడపడితే అక్కడ కొట్టేసి వచ్చిన కలప అంతే యు కర్ణాటక ప్రాంతం దగ్గరలో ఉం డడంతో కొంతమంది వ్యక్తులు దొడ్డి దారిలో తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే చిలమత్తూరు లోని ఎర్ర కొండ అటవీ ప్రాంతం దగ్గరగా ఉండడంతో కొంత ఏపుగా పెరిగిన చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు చెట్లను నరికి నరికిన చెట్లను దొడ్డి దారి ద్వారా తరలిస్తూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారితో కుమ్మక్కై కర్ణాటకకు తరలి స్తున్నారు. చిలమత్తూ రు మండలం వ్యాప్తంగా దాదాపుగా వందకు పైగా ఇటుక బట్టీలు నడుపుతు న్నారు. ఇటుక బట్టీలు నడుపుతున్న ఆసాములు రాత్రి వేళల్లో పెద్ద పెద్ద వృక్షాలను నరికివేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇటు రెవెన్యూ అధికారులు కానీ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు గానీ, మండల అధికారులు కానీ ఇటుక బట్టీల పైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు, కారణం అధికారులు మామూలు మత్తులో వెళున్నారని సమాచారం..ఏది ఏమైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్న సామె తను తీసుకొని చెట్లను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు ఆరోపిస్తు న్నారు.



# ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**- కలెక్టర్ టీఎస్ చేతన్**

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలోని ఆర్డీవోలు మీ డివిజన్ పరిధిలో జరుగుతున్న రీసర్వే పనులపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్, హౌస్ సైట్, రెవెన్యూ సర్వీసెస్, పిజిఆర్ఎస్, రీ సర్వే, రైతుల గుర్తింపు కార్డు జనరేషన్, ఇతర అంశాలపై ఆర్డీవోలు, తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజి ఆర్ఎస్ లో వచ్చిన వినతుల పరిష్కారం నిబంధనలను అనుకూలంగా నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులకు గుర్తింపు సంఖ్య జారీ కార్యక్రమం గురించి సమీక్షించారు. గ్రామ రెవెన్యూ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారుల యొక్క లాగిన్లలో వున్న ఒక లక్షా వెయ్యి రికార్డులను ఈనెల 28 లోగా ధృవీకరించాలని ఆదేశించారు. ఫ్రీ హోల్డ్ కు సంబంధించిన అంశాలను ఈనెల 28 తేదీ లోపల పూర్తిచేయాలని ఆర్డిఓ లను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సర్వే పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఆర్డీవోలు కష్టపడి పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు ప్రజల నుండీ 59 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. అదనపు ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు అంశాలపై ఫిర్యాదులు అందాయి.

# మహిళా రైతుకు జాతీయ ఉత్తమ అవార్డు

**- శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ ఇంచార్జ్ రమేష్.**




**మడకశిర, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం డిపిఎం లక్ష్మానాయక్, డివిజన్ ఇంచార్జ్ రమేష్ ఆదేశాల మేరకు ఆమిదాల గొంది గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ వ్యవసాయం మహిళా రైతు రజని కి సోమవారం మహారాష్ట్రలోని నాగపూర్ లో నిర్వహించిన జాతీయ ప్రకృతి వ్యవసాయం సెమినార్ ఎగ్జిబిషన్ అవార్డుల కార్యక్రమంలో ఉత్తమ ప్రకృతి వ్యవసాయ మహిళా రైతుగా రజిని అవార్డు అందుకుంది. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రకృతి వ్యవసాయ అవార్డు అందుకున్న రజిని సమావేశంలో తన అనుభవాలను వెల్లడిస్తూ, తాను ప్రకృతి వ్యవసాయంలో సాగు చేస్తున్న విభిన్నమైన మోడళ్లను ఆమె వివరించింది. వివిధ మోడళ్ల పై శిక్షణ ఇచ్చిన ఈవిసి విజయ్ కుమార్, డిపిఎం లక్ష్మానాయక్, డివిజన్ ఇంచార్జ్ రమేష్, ఆమీదాల గొంది యూనిట్ ఇంచార్జి జి. మంజునాథ్ మరియు యూనిట్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ ఆరోగ్యాన్ని, నేలను కాపాడుకోవాలని రైతులకు ఆమె సూచించారు.

# అందరూ ఉన్నా అనాథగా మృతి చెందిన నాగేంద్ర



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** అందరూ ఉన్న అనాథగా మారి.. బిక్షాటన చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా నల్లమాడలోని ఉంటూ నేడు ఎవరూ లేని అనాథ శవంగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గత 20 సంవత్సరాల క్రితం నల్లమాడ మండ లంలో ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ.. తల్లి, తండ్రి అందరూ ఇక్కడే ఉండి ప్రభుత్వ ఉద్యోగ విధులు నిర్వ హించేవాడు. బదిలీల పరంపరల భాగంగా ఇక్కడ నుంచి ఆ ఉద్యోగి వదిలి వెళ్ల డంతో ఉన్న ఇద్దరు అన్నదమ్ములలో నాగేంద్ర ఐటిఐ చదివి బెంగళూరులో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఉండే వాడు. ఈ క్రమంలో నాగేంద్రకు కొన్ని వ్యసనాలకు బానిసై ఉద్యోగం వదిలి నల్లమాడకు తిరిగి రావడం జరిగింది ఈ క్రమంలోనే అన్న శివకుమార్ కు బదిలీ రావడంతో అప్పటి జిల్లా కేంద్రం అనంతపురం కుటుంబ సభ్యులతో సహా తరలి వెళ్లారు. అప్పటినుంచి ఇప్పటి వరకు నాగేంద్ర ఒంటరిగానే బిక్షాటన చేసుకుంటూ కాలం వెళ్ళదీసేవాడు నాగేం ద్రకు సమీప గుడిసెల వాసులతో మంచి అనుబంధం ఉండే వారు పెట్టే అన్నం తిని జీవించేవాడు. మద్యా నికి బానిసై పూర్తిగా మతిస్థిమితం కోల్పోయి ఎక్కడబడితే అక్కడ ఉండి చిన్నచిన్న ప్లాస్టిక్ డబ్బాలు సీసాలు ఏరుకొని వచ్చిన వాటితో జీవనం గడిపేవాడు సోమవారం ఆర్డిటి కార్యాలయం సమీపంలో మృతి చెందినట్లు గ్రామస్తుల గుర్తించారు దీంతో అందరూ ఉన్న అనాథ గాని మృతి చెంద డంతో గ్రామవాసులు దహన సంస్కారాలు నిర్వహించారు.

# కామ్రేడ్ సుబ్బిరెడ్డి అనారోగ్యంతో మృతి

**- సుబ్బిరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు రాంభూపాల్**



**కదిరి, మేజర్ న్యూస్ :** సిపిఎం నాయకులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. కామ్రేడ్ సుబ్బిరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు, సిపిఎం సీనియర్ నాయకులు ఓబులు సంతాపం తెలియ జేశారు. రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు వి .రాంభూపాల్ కదిరి కి చేరుకుని సుబ్బిరెడ్డి స్వగ్రామం వరిగిరెడ్డి పల్లిల్లో ఆయన మృత దేహం పై పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లా డుతూ సుబ్బిరెడ్డి మృతి సిపిఎం పార్టీకి, రైతు సంఘానికి తీరని లోటనీ సుదీర్ఘ కాలంగా రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పై అనేక ఉద్యమాలు కొనసా గించారన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులుగా, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు, గతంలో సుబ్బిరెడ్డి సిపిఎం కదిరి డివిజన్ కార్యదర్శి గా పనిచే సారు. కామ్రేడ్ బడా. సుబ్బిరెడ్డి సిపిఎం సిద్ధాంతాలే లక్ష్యంగా పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపును అందుకొని సుదీర్ఘ కాలంగా అనేక ఉద్యమాలు కొనసా గించారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై ప్రధానంగా కరువుకు నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై అలాగే సోలార్ కంపెనీ ఏర్పాటు సమయంలో రైతులు పరిహారం కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రైతుల పక్షాన రాజీలేని పోరాటాలు చేసాడ న్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు నందు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమ వారం తెల్లవారు జామున మృతి చెందారు. ఈయన మృతి చెందిన విషయం తెలుసు కున్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ హుటాహుటిన కదిరికి చేరుకుని సిపిఎం పట్టణ కార్యదర్శి జీ.ఎల్. నరసింహులు ఇతర నాయకులతో కలిసి సుబ్బిరెడ్డి స్వగ్రామం కదిరి రూరల్ మండలం వరిగిరెడ్డి పల్లికి చేరుకుని నివాళులు అర్పించారు.

# అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డికి ప్రతి పక్ష హోదా కల్పించాలి

**- సీఎం చంద్రబాబు నాయుడు డిమాండ్ చేసిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జిమ్మానిపల్లి నరసింహామూర్తి.**



**మడకశిర,మేజర్ న్యూస్:** వైస్సార్సీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కల్పించాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమానిపల్లి మూర్తి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడు, ప్రతిపక్ష నాయకుడిగా మరి ముఖ్యంగా ముఖ్య మంత్రి హోదాలో సుదీర్ఘ అనుభవం కలిగిన వ్యక్తికి ప్రతిపక్ష హోదా కల్పించకపోవడం దారుణమన్నారు. ప్రస్తుతం 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ 40 శాతం ప్రజల మద్దతు ఉందన్నారు.. 40 ఓట్ల శాతం ఉన్న వైఎస్సార్ సీపి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వం కచ్చితంగా అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కల్పించాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రజలకు తెలి య పరచడానికి కచ్చితంగా ప్రతిపక్షం ఉండాలన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన పంట మద్దతు ధరలు,విత్తనాలు, ఎరువులు,సూపర్ సిక్స్ హామీలలో భాగంగా రైతులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు అదేవిధంగా మహిళలకు భద్రత , నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పన, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రతిపక్షానికి ఉంటుంది కాబట్టి జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమ్మా నిపల్లి నరసింహమూర్తి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మార్చి 1 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు..

**ఏర్పాట్లు అన్ని పూర్తి చేశాం.. చీఫ్ సూపర్డెంట్ సత్యనారాయణ యాదవ్**



**రామగిరి మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సర విద్యార్థులకు మార్చి నెల 1వ తేదీ నుంచి పరీక్షలు జరుగుతున్నాయని మండల జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు చీఫ్ సూపర్డెంట్ సత్యనారాయణ యాదవ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని జూనియర్ కాలేజ్ ఆదర్శ పాఠశాల కేజీబీవీ నుంచి మొత్తము మొదటి సంవత్సరం నుంచి 242 విద్యార్థులు, రెండవ సంవత్సరం నుంచి 126 మంది విద్యార్థులు ఈ ఈ పరీక్షలకు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే విద్యార్థుల దృష్ట్యా పరీక్షలకు కావాల్సిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని ప్రిన్సిపాల్ సత్యనారాయణ యాదవ్, పేర్కొన్నారు. అలాగే డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా రాజేశ్వర్ రెడ్డిని నియమించారని ఆయన తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో సరస్వతి పూజ

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని వాసవీ జూనియర్ కళాశాలలో భక్తిశ్రద్ధలతో సోమవారం సరస్వతి పూజను విద్యార్థినిలు నిర్వహించారు. ఈ సం దర్భంగా సరస్వతి చిత్రపటాన్ని ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు చేశారు. చదువుల తల్లి మమ్మలను దీవించమ్మా అంటూ విద్యార్థినిలు పూజలు చేశారు. అనంతరం ం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 420 పైగా మార్కులు సాధించిన 46 మంది విద్యార్థులకు బహుమతులను వాసవీ బాలుర, బాలికల కళాశాల ప్రిన్సిపాళ్లు భాస్కరరెడ్డి ఈశ్వరయ్య అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థినిలు నిర్వహించారు.

# అనారోగ్యంతో విద్యార్థిని మృతి

**-చిన్న వయసులోనే తిరిగిరాని లోకాలకు వెళ్ళడం బాధాకరం - సిసి హరిదాస్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని వర్ష అనారోగ్యంతో మరణించింది. ఈ విషయం తెలుసుకున్న సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షుడు సిసి హరి, సంఘం సభ్యులు సోమవారం షిర్డినగర్‌లోని వర్ష నివాసంలో వర్ష భౌతిక కాయానికి నివాళు లర్పించారు. బాగా చదివి ఉన్నత స్థాయికి వస్తుందనుకున్న తమ తల్లిదండ్రుల ఆశలు ఆవిరైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి కాలంలో వింత వ్యాధులు, వింత రైరస్ లు ఎక్కువ అయ్యాయని, మనం మన పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలని, చిన్న జ్వరం వచ్చిన, అలసత్వంగ ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించాలని, అంతు చిక్కని వ్యాధులతో ఎంతో మంది చిన్నారులు చిన్న వయసులోనే అసువులు బాసడం చాలా బాధాకరమని, పురుషోత్తం ఆదిలక్ష్మి దంపతులు తమ బిడ్డ వర్షాను ఎంతో అల్లారు ముద్దుగ పెంచుకుంటు, మంచి చదువు చెప్పించి, తనని ఉన్నత స్థానంలో చూడాలనుకున్న వారి కలను ఆ దేవుడు ఇంత అన్యాయం చేస్తాడనుకోలేదని సిసి హరిదాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగువెంటి రామాంజనేయులు, షీలా నారాయణస్వామి, రంగన గోపాల్, గట్టు మహేంద్ర, ఎర్రజోడు జయరాములు, మనోహర, ప్రెస్ పూజారి జగదీష్, రమేష్ పాల్గొన్నారు.

# దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



**- జిల్లా దళిత సంఘాల డిమాండ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కూడేరు మండలం కడదరకుంట గ్రామంలో ఎస్సీలపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కు దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సారంగాలు నాయకులు మాట్లాడుతూ దళితుల భూములు అక్రమంగా ఆన్లైన్ లో ఎక్కించుకొని కున్న తుప్పటి ఈశ్వరయ్య అవిలిగొండ వెంకటేష్ తదితరులను వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు . డిసి ల్యాండ్ ను నాన్ డీసీగా మార్చి అగ్రకులాల వారు వెబ్ లాండ్ లో తమ పేర్లు ఎక్కించుకున్నారు. ఈ అక్రమాన్ని అడిగినందుకు దళిత ఆదిలక్ష్మి,రమేష్, పెద్దన్న పోలప్ప, రమాదేవి లా ముక్కుమ్మడిగా కట్టెలు రాడ్లు ఇతర మరణాయుధాలతో దాడి చేశారన్నారు. దళితులపైనే దాడి చేసి దళితుల మీదే కౌంటర్ కేసు నమోదు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు. . ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష, శివ,సీనా బాణాసి.కుల్లాయి స్వామి,బాధితులు కిష్టప్ప,రామచంద్ర, వెంకటేష్, ఆదినారాయణ,మారుతి, నీలమ్మ పెద్దక్క, అనిత. తదితరులు పాల్గొన్నారు.



## వాసిగిరి వారి నూతన గృహప్రవేశానికి హాజరైన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన పార్టీ సీనియర్ నాయకులు, గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ వాసగిరి మణికంఠ సోదరుడు విశ్వనాథ్ గృహప్రవేశ మహోత్సవం సోమవారం అనంతపురము వేణుగోపాల్ నగర్, సాయిబాబా దేవాలయం వద్ద అట్టహాసంగా జరిగింది. వాసగిరి మణికంఠ ఆహ్వానం మేరకు జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీ.సీ.వరుణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ కుటుంబ సభ్యులు టీ.సీ.వరుణ్ కు సాదర స్వాగతం పలుకుతూ.. శాలువాతో సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరిని టీ.సీ.వరుణ్ పేరుపేరునా ఎంతో ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్, జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శి సంజీవ రాయుడు, ఇండ్ల కిరణ్ కుమార్, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా సహాయ కార్యదర్శిలు అవకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు పురుషోత్తం, పవర్ శేఖర్, పాల్గొన్నారు.

## శ్రీశైలం నడక భక్తులకు అన్నదానం

### - 14 ఏళ్లుగా అన్నదానం చేస్తున్న ఆర్టీ కాంతారెడ్డి మిత్ర బృందం



రాయదుర్గం, మేజర్ న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు అటవీ ప్రాంతం గుండా కాలినడకన వెళ్లే భక్తులకు గుమ్మగట్ట మండలం నేత్రపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ ఆర్. టీ. లక్ష్మీకాంతారెడ్డి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన తన మిత్ర బృందంతో కలిసి మూడు రోజుల పాటు అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా పెట్టుకున్నాడు. గత 14 ఏళ్లుగా నడక భక్తులకు ఉదయం 6 గంటల నుండి నుండి రాత్రి 8.30 గంటల వరకు సుమారు 25 నుండి 30 వేల మందికి ( ఉదయం అల్పాహారం వగ్గాణి, మిర్చి, లేదా ఉప్మా లేదా చిత్రాన్నం, మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అన్నం సాంబార్ లేదా పప్పు, తదుపరి రాత్రి 8.30 గంటల వరకు పులావ్ మరియు పెరుగన్నం, స్వీట్ కేసరిబాత్ తో సహా ) అన్నదానం చేయడం ఆయన సంకల్పం. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా మూడు రోజుల పాటు అన్నదానం చేయడానికి శ్రీశైలం చేరుకుని, ఆదివారం ఉదయం నుండి అన్నదానం ప్రారంభించారు. తొలి రోజు ఉదయం నుండి రాత్రి 8.30 గంటల వరకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 11వేల మందికి పైగా కాలి నడకన వెళ్ళే శివభక్తులు భోజనాలు చేసినట్లు ఆర్టీ లక్ష్మీకాంతారెడ్డి తెలిపారు. సోమవారం 10 వేలమంది అల్పాహారం తో పాటు భోజనాలు చేసినట్లు ఆయన తెలిపారు. మంగళవారం కూడా ఉదయం నుండి రాత్రి వరకు అన్నదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం జడ్పీటీసీ మల్లికార్జున, యోగానంద గౌడ, మధుసూదన్ రెడ్డి, కొండాపురం రామ్మన్న, దండు హనుమేష్, కొంతానపల్లి తిప్పారెడ్డి, ఒంగోలు నాగిరెడ్డి, జనార్ధన, మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : నగర పరిధిలోని చంద్రబాబు కొట్టాల వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడి చంద్రబాబు కొట్టాలకు చెందిన రామాంజనేయులు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనంలో ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడి పక్కనే ఉన్న గోడకు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి...

### - జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న డిమాండ్...

కూడేరు మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కూడేరు మండలం కడదురుగుంట గ్రామంలో ఎస్సీలపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ నందు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దళితుల భూములు అక్రమంగా ఆన్లైన్ నందు ఎక్కించుకొని కున్న తుప్పటి ఈశ్వరయ్య అవిలిగొండ వెంకటేష్ తదితరులను వెంటనే అరెస్ట్ చెయ్యాలని కోరడమైనది . డీసీ ల్యాండ్ ను నాన్ డీసీగా మార్చి అగ్రకులాల వారు వెబ్ లాండ్ నందు తమ పేర్లు ఎక్కించుకున్నారు. ఈ అక్రమాన్ని అడిగినందుకు దళిత ఆదిలక్ష్మి,రమేష్, పెద్దన్న పోలప్ప. రమాదేవి లా ముక్కుమ్మడిగా కట్టెలు రాడ్లు ఇతర మరణాయుధాలతో దాడి చేయడం జరిగింది. దళితులపైనే దాడి చేసి దళితుల మీదే కౌంటర్ కేసు నమోదు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరడం జరిగింది. అదేవిధంగా డీసీ ల్యాండ్ నాన్ డీసీగా మార్చిన అధికారులపై విచారించి చర్యలు తీసుకోవాలని విచారణ అధికారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను నియమించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి ఎంఎస్ఎఫ్ నాయకులు నగేష శివ,సీనా బాణాసి. కుల్లాయి స్వామి,బాధితులు కిష్టప్ప,రామచంద్ర, వెంకటేష్, ఆదినారాయణ,మారుతి, నీలమ్మ పెద్దక్క, అనిత. తదితరులు పాల్గొన్నారు.



# డీఆర్వో మలోలాపై చర్యలు తీసుకోవాలి

### - కలెక్టరేట్ ముందు ధర్నాలో సాకే హరి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్సీ ఏక సభ్య కమిషన్ సమావేశంలో ఆన్ లైన్ రమ్మీ ఆడిన డీఆర్వోపై చర్యలు తీసుకోనేదాకా పోరాటం ఆపేదే లేదని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముందు డిఆర్ఓ మాలోలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ధర్నాకు ముఖ్య అతిథిగా సాకే హరి విచ్చేసి మాట్లాడారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ అంశంపై సుదీర్ఘ పోరాటాలు జరిగాయని అందుకు సుప్రీంకోర్టు రాష్ట్రాలవారీగా వర్గీకరణకు ఆమోదంగా తీర్పునివ్వగా గత నెల 20న కలెక్టరేట్ లోని రెవిన్యూ భవన్ లోని ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఎస్పీలకు ఎస్సీ సబ్ కులాలు వారు వివిధ రకాల భిన్నాభిప్రాయాలను వినతుల రూపంలో అందజేయడం జరిగిందన్నారు. అయితే కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు డాక్టర్ వినోద్ కుమార్,చేతన్,ఎస్పీ జగదీష్, మిగతా జిల్లా ఉన్నతాధికారులు వరసగా కూర్చొని అర్జీలు తీసుకుంటుంటే వారి పక్కనే తన సెల్ ఫోన్ లో ఆన్ లైన్ రమ్మీ (పేకాట) దర్జాగా ఆడుకోవడం సిగ్గుచేటన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా జూదము అడుకుంటూ కాలక్షేపం చేస్తున్న డిఆర్ఓ మలోలపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పలుదపాలుగా ఉద్యమాలు చేసిన ఉన్నత అధికారులే వెనుకేసుకొరావడం బాధాకరమన్నారు. నామమాత్రంగా షోకాజ్ నోటీస్ ఇచ్చి షో చేస్తున్నారని దళితులను కించపరిచే విధంగా వ్యవహరించిన డీఆర్వో ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పేకాట డిఆర్ఓ మాలోలపై చర్యలు తీసుకోవాలని పలుదపాలుగా కోరినప్పటికీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సిసిఎల్ఏలకు డిఆర్ఓపై నివేదిక పంపమని ఇంతకన్నా మేమేమీ చేయలేమన్నట్లు కలెక్టర్ చేతులెత్తేయడం జరిగిందన్నారు. దళితుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించిన డిఆర్ఓపై త్వరలో అమరావతిలోని ప్రభుత్వ పెద్దలను జేఏసీ ఆధ్వర్యంలో కలుస్తున్నామని తెలిపారు. ధర్నాకు కుల,ప్రజా సంఘాలు పాల్గొని మద్దతు పలికాయి. కార్యక్రమంలో ఫైట్ ఫర్ రైట్స్ కేపీ రాజు. సమతా సైనిక్ దళ్ సుగామంచి శ్రీనివాసులు.ఆర్టిఐ శంకర్ రెడ్డి.ఎస్సీ,ఎస్టీ ప్రజా సమాఖ్య మద్దెల చెరువు మల్లీ. ఎరుకుల ప్రజా హక్కుల సంక్షేమ సంఘం కావేటి ఉమామహేశ్వరి.బేడ బుడగ జంగం అంజి, మల్లీ.దివ్యాంగుల హక్కుల పోరాట సమితి షఫి, హరినాథ్ రెడ్డి.బీఎస్పీ మల్లికార్జున, జేఏసీ నాయకులు చెలిమప్ప,రామకృష్ణ, నాగేంద్ర, వెంకటేష్, బాబు, గోపాల్, బాలు, సూరి తదితరులు పాల్గొన్నారు.




## ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో యాన్యువల్ స్పోర్ట్స్ డే

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో జేఎన్టీయూ కళాశాల మైదానంలో ప్రతిభ స్కూల్ యాజమాన్యం అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్యువల్ స్పోర్ట్స్ డే ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలలో విద్యార్థి దశ నుంచే ఆటలు ఆడించడం వల్ల వారిలోని సృజనాత్మక శక్తితో పాటు చదువు మీద ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు.కొంతమంది పిల్లలలో ఏవైనా లోపాలు ఉంటే ఇలా స్పోర్ట్స్ ఆడడం ద్వారా ఆ లోపాలను అధిగమించి మంచి స్థాయికి వెళ్తారని అన్నారు. అనంతరం ప్రతిభ స్కూల్ యజమాన్యం అంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంతటి ఘనవిజయం సాధించడానికి స్కూల్లో పనిచేస్తున్నటువంటి టీచర్లు పీఈటీలు , విద్యార్థుల తల్లిదండ్రులు కారణమని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.



## అనారోగ్యంతో మాజీ ఎంపిటిసి మృతి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం నాగల గుడ్డం తాండా గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ లక్ష్మ నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన మాజీ ఎంపిటిసి లక్ష్మ నాయక్ మృతదేహానికి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రాఘవరెడ్డి, పట్నం నాగేష్ ,బండి పరశురామ్ ,టీఎన్ఎస్ఎఫ్ నాగలగుడం లక్ష్మీనారాయణ,డీలర్ సుదర్శన్ ,శ్రీనివాస నాయక్, భాస్కర్ నాయక్ ,అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రేకుపడి కార్మికుడికి గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని భైరవ నగర్ ఏడవ క్రాస్ లో ప్రమాదవశాత్తు రేకు ఎగురిపడి కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కిరణ్ అనే కార్మికుడికి తీవ్ర గాయాలవ్వడంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రాయలసీమ ప్రాజెక్టులకు రూ.10 వేల కోట్లు కేటాయించాలి

**– ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సీ. మల్లికార్జున**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాయలసీమ ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్లో పదివేల కోట్లు ప్రవేశపెట్టాలని, 50సం పైబడిన రైతుకు పదివేలు పింఛన్ ఇవ్వాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సీ .మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న రాయలసీమ రైతాంగం తలరాత మారలేదన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తామని మాట ఇచ్చి గెలిచిన తర్వాత నీరు అందించే విషయంలో రాయలసీమ ప్రజలకు అన్యాయం జరుగుతోందన్నారు. రాయలసీమకు నీళ్లు ఇస్తామని చెప్పి ఇతర ప్రాంతాలకు అందిస్తూ కుట్ర జరుగుతున్నాయని సాగునీటి నిపుణులు కోరుతున్నారు. రాయలసీమ జిల్లాలకు కృష్ణా జలాలే శరణ్యమన్నారు. శ్రీశైలం డ్యాం నుంచి హంద్రీనీవా, గాలేరు, తెలుగుగంగ, వెలుగోడు ప్రాజెక్టులకు కేటాయించడం లేదన్నారు. కృష్ణాజిల్లాలకు ముప్పు ఉందని సమావేశంలో మేధావులు నిర్ణయించడం జరిగిందన్నారు. అఖిలపక్ష సమావేశం రాష్ట్రంలో సాగునీటి నిపుణులతో సమావేశపరిచి వారి ఇచ్చే సూచనలు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 23 24 తేదీల్లో కడపలో జరిగిన రాయలసీమ ప్రాజెక్టు సమావేశంలో గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టులు హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ ప్రాజెక్టు, వెలుగోడు రూ. పదివేల కోట్ల ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. రాయలసీమ జిల్లాలో 90 లక్షల ఎకరాలు సాగు భూమి ఉందన్నారు. రాయలసీమ జిల్లాల ప్రాజెక్టులు పూర్తి అయితే దాదాపు 60 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతి ఎకరాలకు నీరు అందించాలని నినాదంతో ముందుకు సాగుతుందన్నారు . ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి. రామకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలపాల రామకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టివి రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు శ్రీకాంత్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం రాంనగర్ నారాయణ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏ.జి.యమ్ రమేష్ బాబు విచ్చేసారు. ఏ.జి.యమ్ తన ప్రయాణం 2015 నుంచి ప్రారంభమై ఇప్పటి వరకు కొనసాగుతుందని ఇదే స్కూల్లో పని చేసిన ఉపాధ్యాయులుగా ప్రిన్సిపాల్ గాను, కో–ఆర్డినేటర్ గాను, రాష్ట్ర కో.ఆర్డిగారిగా ఎదిగారని గుర్తుచేసుకున్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లుగా, వివిధ ఉద్యోగాల్లో పనిచేస్తున్నారన్నారు. విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఎ.జి.యమ్ రమేష్ బాబు , సుధాకర్ రెడ్డి , కోఆర్డినేటర్ మ్సాగర్ , క్లస్టర్ ప్రిన్సిపాల్ నీలిమా , ఏ.ఓ నయాజ్ అహ్మద్ అకడమిక్ డీన్. సుమంత్ , ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అనంతపురం జిల్లా కోర్టు సంచలన తీర్పు

**– ఐదుగురు యువకులకు యావజ్జీవ కారాగార శిక్ష**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో సంచలనం రేపిన యువకుని హత్య కేసులో జిల్లా కోర్ట్ సంచలన తీర్పు వెలువరించింది. నార్పలకు చెందిన పవన్ కుమార్ ను 2022 ఏప్రిల్ 12వ తేదిన దారుణహత్య గురయ్యాడు. ఈ హత్య చేసింది పవన్ కుమార్ స్నేహితులేనని పోలీసులు అప్పట్లోనే గుర్తించారు. పవన్ కుమార్, షాజిద్ మంచి స్నేహితులు. అయితే వారి మధ్య విబేధాలు రావడంతో షాజిత్ అతని స్నేహితులు పవన్ ను చంపుతామని బెదిరించారు. 2022 ఏప్రిల్ 12వ తేది మధ్యాహ్నం నార్పలలో వీరి మధ్య గొడవ జరిగింది. దీనిని మనసులో పెట్టుకుని సాజిత్ అతని స్నేహితులు అదే రోజు రాత్రి స్టీల్ రాడ్, రెండు కట్టెలు తీసుకొని దారుణంగా కొట్టి చంపారు. పవన్ ను చంపే సమయంలో వారు వీడియో కూడా తీసుకున్నారు. ఇందులో నాగేంద్ర తన సెల్లో రికార్డ్ చేసి సుధాకర్ సెల్ కు ఫార్వర్డ్ చేశాడు. అందులో " సుధాకర్ అంటే ఒక బ్రాండ్" అంటూ రాడ్ తో ఇష్టానుసారంగా కొట్టే దృశ్యాలు ఉన్నాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. ఈ కేసుకు సంబంధించి జిల్లా కోర్టులో విచారణ జరగ్గా ఇవాళ తీర్పు వచ్చింది. హత్య చేసిన ఐదు మంది జీవిత ఖైదుతో పాటు 20వేల జరిమానా విధించింది. ఇందులో ముద్దాయిలందరూ 25 సంవత్సరాల లోపు యువకులు కావడం ఇక్కడ గమనార్హం...

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని రిజినల్ డైరెక్టర్ ఆఫీస్ దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు అధ్యక్షత వహిస్తూ ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ అండ్ పెడ్రేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణం సిఐటియు పట్టణ కార్యదర్శి వెంకటనారాయణ వారు మాట్లాడుతూ మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం గా వేతనాలు ఇవ్వాలని,,,,, రెగ్యులర్ కార్మికులకు 12 పిఆర్సి అమలు చేయాలని, బకాయి ఉన్న మూడు సంవత్సరాల సరెండర్ లీవ్ తో పాటు, డిఏలు, ఇంక్రిమెంట్లు, జిపిఎఫ్ అకౌంట్ ఓపెన్ చేయాలని, పట్టణాల ప్రజలకు అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, ఉన్న అదనపు కార్మికులకు వేతనం పెంచాలని,, తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ కార్మికుల పైన కక్ష సాధింపులు ఆపాలని కమిషనర్ నీ సస్పెండ్ చేయాలని , జిల్లా అన్ని పట్టణ మున్సిపాలిటీలలో మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉపాధి కల్పించాలని ,మున్సిపల్ కార్మికులందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని,,, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపల్ కార్మికుల కూడా వర్తింప చేయాలని, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత



మాట తప్పే పద్ధతిలో ప్రభుత్వాల నిర్లక్ష్య దూరనిగా వ్యవహరిస్తుందని ఇప్పటికైనా రాష్ట్ర కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పైన పరిష్కారం చెయ్యకపోతే మున్సిపల్ కార్మికులు అందరూ ఐక్యత పోరాటంతో ఆందోళన పోరాటాలు చేపడుతూ సమ్మెబాట పడతామని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అనంతపురం నగర అధ్యక్ష కార్యదర్శులు బండారి స్వామి, సాకే తిరుమలేశు, మహిళా కన్వీనర్లు లక్ష్మీనరసమ్మ, మంత్రి వరలక్ష్మి, తాడిపత్రి అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, జుబేరు, గుత్తి సూరి, రాజా, గుంటకల్ జగదీష్ ,నరసయ్య, రాయదుర్గం, రాము, మల్లేష్, కళ్యాణ్ దుర్గం ఒన్నూరు స్వామి, శివ, కమిటీ సభ్యులు అనంతపురం జిల్లా కార్మికులు పాల్గొనడం జరిగినది.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాల్సిందే..

**– ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే.రాజారెడ్డి – కూటమి ప్రభుత్వానికి మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టవా..?**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అనంతపురం నగరంలోని మున్సిపల్ కార్యాలయం మెయిన్ గేట్ దగ్గర సుమారు గంటపాటు ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జే రాజారెడ్డి గారు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ శాఖ వేతనాలు చెల్లించాలని, నగర జనాభా కు అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాలని,ఇంజనీరింగ్ కార్మికుల కు 21 వేలు వేతనాలు పెంచాలని, స్కూల్ స్వీపర్లు వాచ్మెన్ లకు కనీస వేతనం 15000 రూపాయలు ఇవ్వాలని,పరిశుద్ధ కార్మికులకు పనిచేసేందుకు పనిముట్లు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులందరికీ ఒకటి వేతనాలు ఇవ్వాలని, మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాసం కల్పించాలని, పని భారం తగ్గించాలని, పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్,ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రభుత్వం కాలయాపన ఆపి మున్సిపల్ కార్మికుల సమస్యల పైన అసెంబ్లీలో చర్చించి, న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియడం జరిగింది..మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే మరొక్కసారి సమ్మెకు పిలుపు ఇవ్వాల్సి వస్తుందని,ఈనెల 6వ



తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని వేల సంఖ్యలో కార్మికులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ %ూ×ుఖజ% జిల్లా కార్యదర్శి ఎస్ రాజేష్ గౌడ్,%ూ×ుఖజ% నగర ప్రధాన కార్యదర్శి వికె కృష్ణుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి చిరంజీవి, జిల్లా కోశాధికారి వేణుగోపాల్,జిల్లా సమితి సభ్యులు నాగేంద్ర బాబు, శివకృష్ణ తిరుమలయ్య,ప్రసాద్,రామాంజనేయులు, దేవమ్మ,ఎర్రప్ప, మున్సిపల్ యూనియన్ నాయకులు వెంకట్ రాముడు, నారాయణ స్వామి, సాయి, తిమ్మప్ప, మాధవ, పకీరప్ప, కాంతమ్మ,పెద్దక్క, వరలక్ష్మి,సరస్వతీ,తీపమ్మ,మరుతమ్మ, కాంతమ్మ, రత్నమా,స్కూల్ స్వీపర్ వాచ్మెన్లు,శివ చాంద్బాషా, ఆదిలక్ష్మి, వెంకట్ రాముడు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దళితులకు ఇళ్ల పట్టాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలి

**– ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు దళిత సంఘాల విజ్ఞప్తి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా ఉన్న దళితులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు మంజూరు చేసి పక్క గృహాలు నిర్మించాలని జిల్లా దళిత సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవనములో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు కలిసి ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు జిల్లాలో నిరుపేద దళిత కుటుంబాల అందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని,



పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలన్నారు. ఉప్పరపల్లి పంచాయతీలోని ప్రభుత్వ భూమి గ్రామ కంఠంలో 194-8 లో దాదాపు మూడు సంవత్సరాల నుంచి 200 కుటుంబాలు అక్కడే నివాసము ఉంటున్నాయన్నారు. ప్రభుత్వ భూముల్లో ఇల్లు లేక స్థానికంగా నివాసం ఉంటున్నారో వాళ్లకే ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా. చెన్నోళ్ల తిరుపాలు, జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుల్లాయప్ప , శింగనమల నియోజకవర్గం ఇన్చార్జి పాండురంగ, నాగభూషణం వెంకటేష్ ,పామిడి ఓబులేష్, మహిళా అధ్యక్షులు రాధిక, విజయలక్ష్మి,కళ్యాణ్ దుర్గం తాలూకా అధ్యక్షుడు కృష్ణ బాబు, మండల అధ్యక్షులు బొట్టుగానే తిప్పేస్వామి, కుందుర్పి మండల అధ్యక్షులు నిజవల్ హరీష్, చిత్తూరు మండలాధ్యక్షుడు తిప్పేస్వామి, సింగనమల మండలం అధ్యక్షులు భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుల్లో పరిమితికి
# మించి విద్యార్థులు తరలింపు
### పట్టించుకోని విద్యాశాఖ అధికారులు




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రైవేటు విద్యాసంస్థలు బడి పిల్లలను పరిమితికి మించి తరలిస్తున్నా స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ప్రభుత్వ నిబంధనలు పాటించని స్కూల్ బస్సుల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు నందు డిమాండ్ చేశారు. ప్రవేట్ పాఠశాలల పట్ల ఎంఈఓ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థి నాయకులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా సంబంధిత వినతి పత్రాన్ని ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషాకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నందు మాట్లాడుతూ స్కూల్ బస్సుల్లో దాదాపు 50 నుంచి 80 మందిని తరలిస్తున్నా మండల విద్యాశాఖ అధికారి పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను అమలు చేయకున్నా మండల విద్యాశాఖ అధికారి చోద్యం చేస్తున్నారని విమర్శించారు. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని, వాటిని నియంత్రించడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందినట్లు మండిపడ్డారు. కనీస విద్యార్హత లేని ఉపాధ్యాయుల చేత బోధన చేయిస్తున్నారని, వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ, ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ విద్యాసంస్థలను నడుపుతున్నారని, యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్న మండల విద్యాశాఖ అధికారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే మండల వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు తరుణ్, విద్యార్థి నాయకులు శివ, వంశీ, సూరి తదితరులు పాల్గొన్నారు.



## కాలువపల్లి గ్రామంలో ఉద్యాన శాఖ అమలు చేసే పథకాలపై అవగాహన సదస్సు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలం కాలువపల్లి పల్లి గ్రామం నందు ఎస్సీ/ఎస్టీ 2024-25 ఉద్యాన శాఖ అమలు చేయు పథకాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా ఉద్యాన పంటల్లో చేపట్టాల్సినటువంటి సస్యరక్షణ చర్యలు మరియు తెగుళ్ల వాటిని నివారణ గురించి డా యుగంధర్ (ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గం) రైతులకు వివరించారు. ఉద్యాన శాఖ అధికారి ఎం కృష్ణ తేజ ప్రస్తుతం ఉద్యనా శాఖ వారు 2024-25 ఆర్థిక సంవత్సరం అమలు చేయు పథకాల వివరాలు తెలుపుతూ తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్లు, మినీ ట్రాక్టర్లు, మల్చింగ్ మరియు స్టేకింగ్ పద్ధతిలో కూరగాయల పంటలు సాగుచేస్తున్నట్లయితే 40-50% రాయితీ అందిస్తున్నామని తెలియచేశారు. అలాగే మామిడి సాగు చేసే రైతులకు "మ్యాంగో ఫ్రూట్ కవర్స్" కూడా 50 % రాయితీ ఉందని ఒక కవర్ ధర రూ.2లు ఇలా రైతుకు ఒక హెక్టారుకు రూ.10 వేలు రాయితీ అందిస్తున్నారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ఉద్యాన శాఖ రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కె అధికారి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు దళారులను
# నమ్మి మోస పోకండి
### విడపనకల్ మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా రైతులు దళారులను నమ్మి ఎక్కడబడితే అక్కడ విత్తనాన్ని కొనుగోలు చేయవద్దని విడపనకల్ మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశాల మేరకు సోమవారం హావలిగి గ్రామంలో పశుగ్రాస, విత్తన జొన్న పై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు బిల్లులు లేకుండా పశుగ్రాసం, విత్తనాలు కొనడం వలన మార్కెటింగ్ లో ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించారు. మధ్యలో దళారీ వ్యవస్థ జోక్యం లేకుండా నేరుగా కంపెనీ ద్వారా రైతులకు విత్తనాన్ని చేరేలా చూడాలని రైతులు కోరారు. గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తెల్లజొన్న ( రాయచోటి జొన్న) ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు విన్నవించారు. వచ్చే సీజన్ లో దళారీ వ్యవస్థ లేకుండా, వారి నుంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ కనీస పర్యవేక్షణ కలిగి ఉండాలని రైతులు మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.



## రూ.కోట్లలో రైతులను
# మోసం చేసిన పప్పుశనగ వ్యాపారి
### వ్యాపారి ద్వారా డబ్బులు ఇప్పించండి.... ఎస్సై శివకు రైతులు ఫిర్యాదు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని అంకంపల్లి దుద్దేకుంట, వెంకటాద్రిపల్లి నక్కలపల్లి గ్రామాల రైతుల దాదాపు గత రెండు సంవత్సరాల నుంచి పండించిన పప్పు సెనగ పంటను బెలుగుప్ప గ్రామానికి చెందిన మల్లెమల విక్రమ్ అనే వ్యాపారికి పప్పు శనగ అనామతిలో బెలుగుప్ప మండలం కాక ఇతర మండలాల రైతులు కోట్లలో పప్పుశనగ ఇవ్వడం జరిగిందని, అతను పంటను తగ్గుపర్తి గ్రామ సమీపంలో ఉన్న శివ సాయి వేర్హౌస్ నందు నిల్వ ఉంచడం జరిగింది. సదరు రైతులు ఆ పంటను విక్రయించేందుకు సిద్ధపడగా, అప్పటికే వ్యాపారస్తుడు తమ పంట అమ్ముకుని రైతులకు డబ్బు చెల్లించకుండా వాయిదా మీద వాయిదాలు వేస్తూ డబ్బు చెల్లిస్తానంటూ నమ్మబలికి గత 6నెలలగా కనిపించకుండా పోయాడని, ఫోన్లకు రిప్లై ఇవ్వకుండా ఈ ప్రాంతం నుండి ఉడాయించినట్లుగా తెలుస్తుంది. ఇంతకుముందు మాతోశివ సాయి వేర్హౌస్ నందు నాకు బాగా ఉంది నా భాగ%శీ% అమ్మి డబ్బు చెల్లిస్తానని నమ్మబలికి కనిపించకుండా పోయినాడని ఈ విషయం తెలుసుకొని మేము ఈ రోజు వేర్హౌస్ దగ్గరికి పోయి విచారించుగా విక్రమ్ తనకు సంబంధించిన భాగమును మాకు (రామదాస్) అనే వ్యక్తికి అమ్మినట్లు చెప్తున్నారని ఇది ఎంతవరకు నిజమో అని వారిని పిలిపించి బాధిత రైతులకు న్యాయం చేయాలని, అదేవిధంగా వ్యాపారస్తుడు విక్రమ్ ను పిలిపించగలరని రైతులు ఎస్ఐ శివా కు ఫిర్యాదు చేశారు.

## ఎనుములదొడ్డిలో
## నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఎను ముల దొడ్డి గ్రామంలో ప్రభుత్వ నూతన ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ పఠాన్ చాంద్ బేగం సోమవారం ప్రారంభిచారు. ఎనుముల దొడ్డిలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పస్తుతం కొనసాగుతున్న ఆరోగ్య ఉపకేంద్రం భవనంలో మార్పులు చేసి ప్రారంభించారు. తాత్కాలికంగా ప్రజలకు ఓపి సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహాదేవమ్మ, డాక్టర్ అనూష, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ సోమేశ్ కుమార్, ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురౌతున్న వంకపోరం భూములు
### రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోతే సెంటు భూమి కూడా మిగలదు



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలో పలు గ్రామ పంచాయితీల్లో విలువైన వంకపోరం భూములు యథేచ్ఛగా ఆక్రమణకు గురౌతున్నాయి. జిల్లా కేంద్రానికి కూడేరు మండలం దగ్గర ఉండటంతో చుట్టు పరిసర గ్రామాల ప్రాంతాల్లో భూములు ధరలు విపరీతంగా పెరిగాయి.ముఖ్యంగా గోటుకూరు, కమ్మూరు, అరవకూరు, కూడేరు గ్రామాల వరకు ఎకరా భూమి ధర కోట్ల రూపాయిలు పలుకుతుంది. దీంతో పరిసర గ్రామాల్లోని పలు చోట్ల సాగులేని వంకపోరం భూముల్లో కొందరు జెసిబిలు పెట్టి ఆ భూములను చదును చేసి సాగులో ఉన్నామని చెప్పి కోట్ల రూపాయిలు విలువైన భూములను ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా గోటుకూరు గ్రామంలో కొన్నేళ్లుగా యథేచ్ఛగా ఆక్రమణలో ఉన్న వంకపోరం భూముల పై రెవిన్యూ అధికారులు ప్రత్యేక సర్వే చేస్తే ఎక్కడెక్కడ ఎన్ని ఎకరాల భూమి ఆక్రమణకు గురైందో వెలుగులోకి వస్తుంది. వంకపోరం భూముల ఆక్రమణపై రెవిన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే సెంటు కూడా మిగిలే అవకాశం లేకుండా పోతుంది. ఇప్పటికైనా వంకపోరం భూముల్లో మండల రెవిన్యూ అధికారులు ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంత్కెనా ఉంది.




## సైబర్ మోసాల పట్ల ప్రజల్ని
# అప్రమత్తం చేసే పోస్టర్లు అతికింపు

**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పలలో ఆటోలకు సైబర్ మోసాలు పట్ల ప్రజల్ని అప్రమత్తం చేసే పోస్టర్లు అతికించారు.జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో ఆటోల ద్వారా సైబర్ మోసాల అనర్థాలపై అవగాహన తెచ్చేందుకు శ్రీకారం చుట్టినట్లు నార్పల పోలీసులు తెలియజేశారు.సైబర్ సురక్ష మన భద్రత- మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన తెచ్చేందుకు సిద్ధం చేసిన ఫేక్ లోన్ యాప్స్, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్,ఎపికే ఫైల్ లింక్ ఫ్రాడ్ తదితర పోస్టర్లను నార్పల ఎస్సై సాగర్ ఆధ్వర్యంలో ఆటోలకు స్టిక్ చేయించారు.

## చిన్నారులలోని సృజనాత్మకతను వెలికి తీయాలి: సిడిపిఓ జయంతి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** చిన్నారులు చిట్టి మెదడులో వచ్చే ఆలోచనలు, ఊహలకు, ఆకృతిని ఇచ్చేవాటికి సృజనాత్మకతను జోడించాల్సిన బాధ్య త అంగన్వాడి కార్యకర్తలపై ఉందని సిడిపిఓ జయంతి పేర్కొన్నారు.
మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోమవారం 5వ రోజు అంగన్వాడి కార్యకర్తలు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమానికి నల్లచెరువు ప్రాజెక్టు సిడిపిఓ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు సహజంగానే తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని తెలుసు కోవాలని కుతూహలం ఎక్కువగా కలిగి ఉంటారని తెలిపారు. వాటి అనుగుణంగా మెలగాలని సూచిం చారు. పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో నిర్వహించిన పలు చిత్రాలను పరిశీలించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లలితమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి జయమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## శివాలయంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన నల్లమాడలో నాగలకట్ట వద్ద శివాలయంలో ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ట కార్యక్రమాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ ధ్వజ స్తంభ ఏర్పాటు కోసం రిటైర్డ్ టీచర్ కను ముక్కల లక్ష్మన్న సమకూర్చడంతో నిజస్తంభాన్ని కర్నూ లు నుంచి తెప్పించి ప్రతిష్ట అన్నదాన కార్యక్రమాలను నిర్వ హించారు. ఉదయం గణపతి పూజ, హోమం, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో హోమం కార్యక్రమాన్ని వేద పండితుల ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా భక్తులు పాల్గొని పార్వతీ పరమే శ్వరులకు కాయ కర్పూరము పూల దండలు సమర్పించి తీర్థ ప్రసాదాల స్వీకరించి స్వామి వారిని దర్శించు కున్నారు.. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ కె లక్ష్మన్న, ఆగిశం ప్రతాప్ దంపతులు, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు దంపతులు, జెసిపి చెన్నా రెడ్డి దంపతులు, జెసిపి సురేంద్ర, వై శ్రీనివాసులు, కోట్ల మంజు రెడ్డి, గంగరాజు మైలే శంకర,ఏ ఆనంద్ గుప్త రామయ్య పూల. నరసపు రమణ,హరి, నారాయణస్వామి, రామయ్య, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు మృతి



పామిడి, మేజర్ న్యూస్ మండలంలోని కట్టకిందపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు పెరమసాని పెద్దిరెడ్డి సోమవారం హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్ ఆయన మృ తదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరా మర్శించారు. మృతుని భార్య పెరమసాని లక్ష్మిదేవి గత టీడీపీ హయాంలో వైస్ ఎంపీపీగా పనిచేశారు. కుమారుడు రామాంజనేయులుయాదవ్ టీడీపీలో కొనసా గుతున్నారు.

## అనంతేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి మహోత్సవాలు...

### - 108 మంది దంపతులతో సహస్ర, లక్ష లింగార్చన..

### - భక్తులతో అఖండ భస్మాభిషేకం

### - భక్తుల దర్శనార్థం ఆరడుగుల అమరనాథ మంచులింగం ఏర్పాటు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం బెంగళూరు రోడ్డు లోని శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం, అనంతేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి మహోత్సవాలను అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు జూటూరు అరవింద్, ఉపాధ్యక్షులు రత్నగిరి దేవరాజ్, కార్యదర్శులు కలవల మల్లికార్జున తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించు విశేష పూజ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈనెల 26వ తేదీ బుధవారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు అన్నంతేశ్వర స్వామి వారికి దాతల చేతుల మీదుగా నూతన రజిత బిల్వములతో మొదటి అర్చన నిర్వహించబడుతుందన్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి గురువారం ఉదయం 6 గంటల వరకు లక్ష లింగ దర్శనం తో పాటు భక్తుల కోసం సాయంత్రం ఐదు గంటల నుండి గురువారం ఉదయం 6 గంటల వరకు ఆరడుగుల అమరనాథ మంచు లింగం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 108 నర్మదా సాలిగ్రామ లింగాలకు భక్తుల స్వహస్తములతో ఉచితంగా జలాభిషేకం నిర్వహించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సకల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కావున భక్తాదులు శివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు పాల్గొని శివపార్వతుల కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు జూటూరు మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్లో చేనేత రంగానికి రూ. 2 వేల కోట్లు కేటాయించాలి

### - ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: బడ్జెట్లో చేనేత రంగానికి 2 వేలు కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉందని, చేనేత పై ఉన్న జీఎస్టీ ప్రభుత్వం ఎత్తివేయాలని,200 యూనిట్లకు ఉచిత కరెంటు చేనేతకు ఇవ్వాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి పామి శెట్టి గోవిందు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక చేనేత కార్యాలయంలో ఏడి శ్రీనివాస్ రెడ్డికి ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీరాములు, ఇలా ప్రధాన కార్యదర్శి పామిశెట్టి గోవింద్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్న చేనేతల బ్రతుకులు, తలరాతలు మారడం లేదన్నారు. వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ పెద్దదని, మొన్నటి కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తీవ్రమైన అన్యాయము జరిగిందన్నారు. చేనేతకు సుప్రీంకోర్టు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ఫలమైందన్నారు. చేనేత రకాలను పవర్లూమ్స్ విపరీతముగా తయారు చేయడమువలన అనేక మంది చేనేత కార్మికులు అనేక ప్రాం తాలలో ఆత్మహత్యలు జరుగుతున్న ఏలాంటి స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో నేతన్న నేస్తము రూ. 198 కోట్లు బడ్జెటులో రూ. 200 కోట్లు కేటాయించడం అయిందన్నారు. ఎన్నికల సందర్భముగా రూ. 24 వేలకు బదులుగా మా ప్రభుత్వము వస్తే రూ. 36 వేలు వేస్తమని మంత్రివర్యులు నారా లోకేష్ ఎన్నికల ప్రచారములో చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇంతవరకు ఎలాంటి పథకం అమలు చేయలేదన్నారు. చేనేత పైసహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు వహించాలన్నారు. ప్రతి జిల్లాలో చేనేత కార్మికులు నేసిన చీరాలను అప్కో ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి జిల్లాలో పేద చేనేత కార్మికులకు 3 సెంట్లు స్థలం కేటాయించి ఇళ్ళు నిర్మించాలని డిమాండ్ చేశారు. యన్.హెచ్.డి.సి. యార్నను సబ్సిడిలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవా లని కోరారు. ఈ సమావేశంలో సి.రాధాకృష్ణ, కే గురు ప్రసాద్, కే నాగరాజు,టి.సుబ్రహ్మణ్యం, జి ఎర్రి స్వామి పాల్గొన్నారు.

# 108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

### - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ ను కలిసిన 108 ఉద్యోగులు




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అనంతపురం జాయింట్ కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ గారి ఆధ్వర్యంలో నవంబర్ 26న రాసుకున్న మినిట్స్ లో భాగంగా ప్రస్తుతం 108 సర్వీస్ ప్రొవైడర్ ని రాష్ట్ర ప్రభుత్వం మారుస్తున్న తరుణంలో వారు పెట్టిన %=.ఖీూ% లో ప్రధానంగా రాసుకున్న మినిట్స్ లో కొన్ని అంశాలను అందులో పొందుపరచని కారణంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 108 ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ యందు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా 108 ఉద్యోగులకు ప్రస్తుతం మూడు స్లాబులలో జీతాలు చెల్లిస్తున్నారు. మొదటిది 10 సంవత్సరాల పైబడిన వారు, రెండవది ఐదు నుంచి పది సంవత్సరాల మధ్య, మూడవది ప్రస్తుతం నుండి ఐదు సంవత్సరాలు మధ్య. ఈ విధంగా జీతాలు చెల్లింపులు చేస్తున్నారు. గత సంవత్సరం నవంబర్ 26వ తారీఖున రాష్ట్ర కమిటీ సమక్షంలో , రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ అయినటువంటి కృష్ణ బాబు సార్ సమక్షంలో రాసుకున్న మినిట్స్ ప్రకారము ఐదు సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు వారి స్లాబులు అప్ గ్రేడ్ అయ్యే విధంగా మినిట్స్ లో పొంది పరిచి ఉన్నారు. మినిట్స్ లో పొందు పరిచినట్లు ప్రభుత్వ నియామకాల్లో 108 ఉద్యోగులకు వెయిటేజ్ మార్కులు మరియు ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో ఈఎంటి పోస్టులకు 108 సర్వీస్ లో అర్హత కలిగిన వారికి అవకాశం కల్పించడం వంటి అంశాలను సంబంధించిన ప్రభుత్వం నుండి ఇప్పటికీ రాకపోవడం కారణంగా ఉద్యోగులు నష్టపోతున్నారు కావున వెంటనే ఉత్తర్వులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం నాగమణి, ట్రెజరర్ టి గోపాల్ 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి జయరాజు, ట్రెజరర్ పి నాగభూషణం ,రాష్ట్ర కమిటీ మెంబర్ మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు వన్నూరు స్వామి ,నాగేంద్ర రెడ్డి, మరియు ఇతర జిల్లా కమిటీ సభ్యులు శివయ్య,మల్లికార్జున, జయప్రకాష్,అనిల్, రామాంజనేయులు, బీపీ మహేష్, శివ, సుధాకర్ రెడ్డి, జయన్న, తిప్పేస్వామి, వినోద్ నాయక్, శీనా నాయక్, అల్లాబకాస్, దేవదానం, ఎమ్మెస్ ఎన్ ప్రసాద్, చలపతి మిగతా 108 ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి పెట్రోల్ బంక్‌లో సీసీటీవీలు ఏర్పాటు చేయాలి



తాడిపత్రి మేజర్ న్యూస్: ప్రతీ పెట్రోల్ బంక్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి అన్నారు. సోమవారం రూరల్ పరిధిలోని పెట్రోల్ బంక్ యజమానులతో స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పెట్రోల్ బంక్ యజమానులతో మాట్లాడుతూ.. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్పకుండా ప్రతి పెట్రోల్ బంకులో పనిచేసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయని తెలిపారు.

**తహశీల్దార్ ఎదుట పలువురు బైండోవర్**

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందినపలువురిని పలు సమస్యలపై తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రజాక్ వలీఎదుటబైండోవర్ చేసినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి సోమవారం తెలిపారు.

## మొదటి రోడ్డు శివాలయం గోపురం వద్ద భారీ షెడ్ ఏర్పాటు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం ముఖద్వారం గోపురం పక్కన ధ్యాన ముద్రలో ఉన్న శివుని విగ్రహానికి నీడను ఏర్పాటు చేసేందుకు రెండవ రోడ్లో నివాసముంటున్న ఆదిశేషయ్య కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. దాదాపు రూ 80 వేల రూపాయలు వ్యయం చేసి ఐరన్ షెడ్ నిర్మించారు. దీనివల్ల శివుని విగ్రహానికి ఎండ వాన నుండి రక్షణగా ఉంటుందని.. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆ పరమేశ్వరుడి సేవ చేసుకునే భాగ్యం తనకు లభించడం పూర్వజన్మ సుకృతం అని దాత ఆదిశేషయ్య అన్నారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ సంప్రదాయ ప్రకారం శాలువాతో కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిజే వేణు, నరేంద్ర చౌదరి, ఎర్రి స్వామి, రాజు, చంద్ర పాల్గొన్నారు.